నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 26-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:261 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## సరిహద్దుల వైపు కదులుతున్న పాక్

భారత్ పాక్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను పాకిస్థాన్ మరింత పెంచుతోందని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషీ మీడియాకు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై శనివారం ఉదయం ఆర్మీ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ వాస్తవాలను మీడియా ముందు పెట్టింది.


# మునిసిపాలిటీలకు నిధులు విడుదల

## రూ. 2,780 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- రాష్ట్రవ్యాప్తంగా 138 పురపాలక సంఘాల్లో 2,432 పనులకు ఆమోదం
- వెంటనే టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యం
- కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి




**హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెప్పుతాం)**
తెలంగాణలోని పురపాలక సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో మొత్తం 2,432 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, మంజూరైన పనులకు సంబంధించి తక్షణమే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు.'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు.



## యువతకు ఉద్యోగాలు కల్పించాలని సంకల్పించాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సింగరేణి, టీజీ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ సహకారంతో హుజూర్ నగర్ లో జాబ్ మేళా
- మేళాలో 36 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు
- జాబ్ మేళాకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల యువత
- ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటులోనూ ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాం

**హుజూర్ నగర్ ,అక్టోబర్25,(నిజం చెప్పుతాం)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. సింగరేణి, టీజీ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ సహకారంతో హుజూర్ నగర్ లో జాబ్ మేళా నిర్వహించారు. హుజూర్ నగర్ మెగా జాబ్ మేళాలో 270 ప్రముఖ పరిశ్రమలు పాల్గొన్నాయి. జాబ్ మేళాలో 36 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.జాబ్ మేళాకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల యువత తరలివచ్చారు.



## 9 వారాల పసిడి పరుగుకు బ్రేక్

- భారీగా నష్టపోయిన బంగారం
- అధిక ధరల నేపథ్యంలో మార్కెట్లో దిద్దుబాటు చర్యలు
- ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలతో స్వల్పంగా కోలుకున్న ధర

**హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెప్పుతాం)**
గత తొమ్మిది వారాలుగా లాభాల బాటలో పయనిస్తున్న పసిడి జోరుకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. బంగారం ధరలు ఇప్పటికే అత్యధిక స్థాయికి చేరాయన్న అంచనాలతో మార్కెట్లో దిద్దుబాటు జరగడంతో ఈ వారం ధరలు భారీగా నష్టపోయాయి. దీంతో తొమ్మిది వారాల లాభాల పరంపరకు తెరపడింది.అయితే, శుక్రవారం అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు అంచనాల కంటే సానుకూలంగా రావడంతో పసిడి నష్టాల నుంచి కొంతమేర కోలుకుంది.

## నేటి నుంచే కవిత 'జనం బాట'

- నిజామాబాద్ జిల్లా నుంచి నాలుగు నెలల పాటు పర్యటన
- కేసీఆర్ ఫొటో లేకుండా, జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి

**హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెప్పుతాం)**
జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక అడుగు వేశారు. 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించడం విశేషం. నేటి నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు, దాదాపు నాలుగు నెలల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ముఖ్యంగా, తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా, ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



## తెలుగు రచయిత్రిని వరించిన ప్రతిష్ఠాత్మక పురస్కారం

- ప్రముఖ రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం



**హైదరాబాద్,అక్టోబర్25, (నిజం చెప్పుతాం)**
ప్రముఖ తెలుగు రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరి ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారాన్ని అందుకున్నారు. ప్రఖ్యాత ఒడియా రచయిత గోపీనాథ్ మహంతి రచించిన 'దాడిబుధ' నవలను 'ఈతచెట్టు దేవుడు' పేరుతో ఆమె తెలుగులోకి అనువదించినందుకు గాను ఈ గౌరవం దక్కింది. కోల్?కతాలోని జాతీయ లైబ్రరీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు.ఈ పురస్కారం కింద రాజేశ్వరికి రూ. 50 వేల నగదు, తామ్రపత్రం అందజేసి సత్కరించారు.




## హార్వర్డ్ యూనివర్శిటీ సమీపంలో కాల్పుల కలకలం

- క్యాంపస్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు
- సైకిల్‌పై వచ్చి మరో వ్యక్తిని లక్ష్యంగా చేసుకున్న దుండగుడు
- ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదన్న పోలీసులు

**అక్టోబర్25,(నిజం చెప్పుతాం)**
అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం క్యాంపస్ సమీపంలో గుర్తుతెలియని దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. అయితే, ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని స్థానిక పోలీసులు స్పష్టం చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.




## కొండాపూర్‌లో రూ.30 కోట్ల పార్కు స్థలం కబ్జా యత్నం భగ్నం

- కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో పార్కు స్థలం కబ్జా
- నకిలీ పత్రాలతో ప్లాట్లుగా విభజించి షెడ్లు వేసిన కబ్జాదారులు
- సంఘం ఫిర్యాదుతో రంగంలోకి దిగి ఆక్రమణలు తొలగించిన హైడ్రా

**హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెప్పుతాం)**
హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన కొండాపూర్‌లో భారీ భూకబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు అడ్డుకున్నారు. రాఘవేంద్ర కాలనీలో పార్కు కోసం కేటాయించిన రూ.30 కోట్ల విలువైన 2,000 చదరపు గజాల స్థలాన్ని నిన్న స్వాధీనం చేసుకున్నారు.కబ్జాదారులు నిర్మించిన అక్రమ షెడ్లను తొలగించి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

## అప్రమత్తంగా ఉండండి

- 'మొంథా' తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
- అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలికాన్ఫరెన్స్
- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు

## మా లొంగుబాటు ద్రోహం కాదు

- మావోయిస్టు పార్టీ ఆరోపణలను ఖండించిన ఆశన్న
- సాయుధ పోరాట విరమణ నిర్ణయం బస్వరాజ్ బతికుండగానే జరిగింది
- బస్వరాజ్ రాసిన చివరి లేఖను కొందరు దాచిపెట్టారంటూ ఆరోపణ



**హైదరాబాద్,అక్టోబర్25,(నిజం చెప్పుతాం)**
తమ లొంగుబాటుపై మావోయిస్టు పార్టీ చేస్తున్న ఆరోపణలపై మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న (రూపేశ్) సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము కోవర్టులుగా పనిచేసి పార్టీకి ద్రోహం చేశామన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సాయుధ పోరాటాన్ని విరమించాలనే నిర్ణయం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు (బస్వరాజ్) బతికుండగానే ఆయన నాయకత్వంలో తీసుకున్నదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు లొంగిపోయిన ఇతర మావోయిస్టులతో కలిసి ఆయన ఓ వీడియోను విడుదల చేశారు.“మావోయిస్టు పార్టీ నుంచి ఎవరు బయటకు వచ్చినా ద్రోహులు అనడం పరిపాటి. అందుకే మొదట స్పందించవద్దని అనుకున్నాం. కానీ, పార్టీకి జరిగిన నష్టానికి మేమే కారణమని, కోవర్టులుగా పనిచేశామని ఆరోపించడంతో సమాధానం చెప్పాలని ఈ వీడియో చేస్తున్నాం”




## ఆంక్షలను పాటిస్తాం

- రిలయన్స్ ఇండస్ట్రీస్
- రష్యా చమురు దిగుమతులపై అమెరికా కఠిన ఆంక్షలు
- రష్యా కంపెనీలతో లావాదేవీలు నవంబర్ 21 నాటికి ముగించాలన్న అమెరికా

రష్యా ముడి చమురు దిగుమతులపై అమెరికా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాలు విధించిన ఆంక్షలను పాటిస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ప్రకటించింది. రిఫైనరీ ఉత్పత్తుల దిగుమతి విషయంలో ఈయూ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని సంస్థ స్పష్టం చేసింది.

# మార్నింగ్ వాక్ తో ప్రగతి దారి పడుతున్న పల్లెలు, పట్టణాలు.

**- అభివృద్ధి నినాదం కాదు..! అది మా విధానం...!!**
**- గ్రామ స్వరాజ్యం స్వప్నం కాబోతుంది...!!!**
**- దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**

డిండి అక్టోబర్ 25, నిజంచెపుతాం:డిండి మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామము నందు శనివారము రోజునలి"జనహిత - ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్"లి కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి, గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారించిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామ సమస్యలు మరియు ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపించేందుకు తాను కట్టుబడి ఉన్నారన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి శాసన సభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజలతో కలిసి నడవడం వారి సమస్యలను వినడం వాటికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు.వివిధ వార్డులలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు.సి ఆర్ ఆర్ (ఎస్ సి పి) నిధుల నుండి మంజూరు అయిన 10.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.అనంతరం ఎర్రగుంట పల్లి గ్రామంలో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమంలో





పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్ రెడ్డి, యాదగిరి రావ్, భగవంతుత్ రావ్, డిండి తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్న,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై సిపిఐ కార్యాలయంలో సమీక్షా సమావేశం

ఆలేరు, అక్టోబర్ 25 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కొల్లు రాజయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంతో పాటు మొత్తం జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొనుగోలు ఆలస్యం అవ్వడం వల్ల అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం తడవకుండా ఉండేందుకు తాడిపత్రి,మేడ్చల్ వంటి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల పంట నష్టపోతుందని పేర్కొన్నారు.రైతులను ఎలాంటి కష్టాలు రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని,కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని కోరారు.ఈ సందర్భంగా సిపిఐ





జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని,చెట్లు లేకపోయినా ప్రభుత్వమే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు,సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు,తట్టు ఆంజనేయులు,నరసింహులు,మల్లయ్య,సామి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా బర్రెలు రవాణా చేస్తున్న వాహనం పట్టివేత

**- డ్రైవర్,ఓనర్లపై కేసు నమోదు**

చౌటుప్పల్,అక్టోబర్25(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి65పై కే.ఉదయ్ కుమార్,పీసీ 3850 మరియు శ్రీహరి,హెచ్ జీ 92,పెట్రోల్ మొబైల్ 1 విధులు నిర్వహిస్తుండగా ఉదయం 01:30 గంటల సమయంలో వలిగొండ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టిఎస్08యుబి0790 నెంబర్ గల లారీని తనిఖీ చేయగా అందులో మొత్తం 26 బర్రెలు ఉన్నాయి.అట్టి బర్రెలను చిలకలూరిపేట సంతలో కొనుగోలు చేసి హైదరాబాద్ లోని బహుదూర్ పుర తబేలాకు తరలిస్తుండగా పోలీసులు మార్గమధ్యంలో పట్టుకున్నారు. హైదరాబాదులోని ముసారం బాగ్ కు చెందిన వాహన డ్రైవర్ ఎండి



జహంగీర్(33),లారీ యజమాని ఎండి జబుల్ల(50)ల ఇరువురిపై చౌటుప్పల్ ఎస్సై డి.నర్సిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అనంతరం బర్రెలను గోశాలలకు తరలించారు.

# ఆదర్శ పాఠశాల పక్కనే డంపింగ్ యార్డు





**- చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు,పాలకులు..**
**- తక్షణమే పరిష్కరించాలని డిమాండ్.!**

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 25:నిజం చెపుతాం (మహేష్) :- పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నారాయణగిరి గ్రామంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల పక్కనే ఉన్న డంపింగ్ యార్డు కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని ఆ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, కుక్కలు, కోతులు, పందుల సంచారం వల్ల తాము నిత్యం ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామని అన్నారు. పాఠశాలకు అతి సమీపంలో డంపింగ్ యార్డు ఉండటం వలన అక్కడి నుంచి వచ్చే తీవ్రమైన దుర్వాసనతో తరగతి గదిలో కూర్చోవడం కూడా కష్టంగా మారుతోందని విద్యార్థి, విద్యార్థులు తెలిపారు. ముఖ్యంగా, చెత్తాచెదారం కుప్పల మీద తిరిగే కుక్కలు, పందులు కోతులు తరచూ పాఠశాల ప్రాంగణంలోకి వస్తున్నాయని, ఈగలు, దోమల బెడద విపరీతంగా పెరిగిపోయిందని వాపోయారు.దీని కారణంగా అనేకమంది విద్యార్థిని, విద్యార్థులు జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు, చర్మ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకోవడానికి అనువైన వాతావరణం లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై గతంలో అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన చెందారు. ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, విద్యార్థిని, విద్యార్థులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ డంపింగ్ యార్డును వెంటనే మరో ప్రాంతానికి తరలించాలని లేదంటే శాశ్వత పరిష్కారం చూపాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. విద్యార్థిని, విద్యార్థులు భద్రత, ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకుని అధికారులు త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరించకపోతే, తమ నిరసనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు..

# రామారావ్ మహారాజ్ గోపురం నిర్మాణానికి భూమి పూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**- నేను మాటిస్తే తప్పకుండా నెరవేరుస్తా - ఆడే గజేందర్**

నేరడిగొండ అక్టోబర్ 25( నిజం న్యూస్, ప్రతినిధి): నేడు ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామంలో రామారావు మహారాజ్ విగ్రహా (గోపురానికి) గ్రామస్థులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. అనంతరం గ్రామస్తులు ఆయనకి శాలువాతో సన్మానించారు .వారు మాట్లాడుతూ గ్రామములో ఉన్న రామారావు విగ్రహానికి గోపురం కోసం ఎందరో నాయకులకు విన్నవించినా ఎవరు పట్టించుకోలేదని, మొన్న కుంటాలకు వచ్చిన ఆడే గజేందర్ దృష్టికి తీసుకొస్తే ఈ రోజు వారు 2 లక్షలతో నిర్మాణానికి భూమి పూజ చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలి అని అన్నారు సమస్యలు పరిష్కారిచే విధంగా కృషిచేస్తనాని, నేను మాటిస్తే తప్పకుండా నెరవేరుస్తా అని అన్నారు. వారివెంట బోథ్



వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షుడు ఆడే వసంత్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ నియోజకవర్గయూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి , గ్రామ నాయక్ బిక్కు నాయక్ ,గ్రామమాజీ సర్పంచ్ అశోక్, సీనియర్ చిన్న బుగ్గరం మాజీ ఉప సర్పంచ్ వసంత్, నాయకులు వసంత్, కపిల్ దేవ్ ,రమేష్ ,అశోక్ ,లింగన్న సోమన్న ,ప్రకాష్ ,ఖయ్యుం , జాదవ్ కిరణ్,రఘునాథ్ తదితరులు ఉన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

వలిగొండ అక్టోబర్ 25 (నిజం చెపుతాం) మండల పరిధిలోని అరూరు గ్రామంలో కళ్లెం యాదమ్మ అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించిన వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి ఐదు వేల రూపాయలు, గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్ 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు బందారు నరసింహ రెడ్డి, మాజీ సర్పంచి పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ బైకానీ ముత్యాలు, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్, భద్రబోయిన రాజు, ఎర్రగుట్ట, కొప్పుల దాసు, పాండాల కుమార్,



సతీష్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**- మాజి పార్లమెంట్ సభ్యులు సోయంబాపు రావు**

నేరడిగొండ అక్టోబర్ 25(నిజం న్యూస్, ప్రతినిధి):స్థానిక సంస్థల ఎన్నికలకు బోథ్ మండల పరిధిలోని కార్యకర్తలందరినీ సిద్ధం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రసీనియర్ నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు పిలుపునిచ్చారు.ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా తాజా రాజకీయ పరిణామాలపై, డిసిసి ఎంపిక, స్థానిక సంస్థల్లో పార్టీ పరిస్థితి పై సమాలోచనలు జరిపారు బోథ్, సోనాల తనకు రెండు కండ్లని ఉమ్మడి మండలంలోని పార్టీ కార్యకర్తలందరికీ కాపాడుకుంటానని నుంచి హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం దండారి చెక్కులు తొందరగా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, ఆదివాసి గ్రామంలో పొలం బాట



ద్వారా వ్యవసాయానికి దారులు వేయలని తెలిపారు.నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆత్రం సుశీల మాజీ ఎంపీ గారికి శాలువతో సన్మానించి తనకండగా కాంగ్రెస్ పార్టీ నిలబాడలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ ను మర్యాద పూర్వకంగా కలిసిన స్కోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి

**- మండల కోఆర్డినేటర్ బి.నరసింహా రాజు**

చౌటుప్పల్,అక్టోబర్25(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కోప్ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న అనేక సామాజిక కార్యక్రమాలపై చౌటుప్పల్ మండల కోఆర్డినేటర్ బి.నరసింహా రాజు చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల సమస్యలపై వారికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ బి.నరసింహ రాజు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,డ్రాప్ అవుట్,విద్యార్థులను పాఠశాలలలో చేర్చడం తదితర అంశాలపై జరుగుతున్న అవగాహన కార్యక్రమాలు,వివరాలను ఎంఈఓ గురువారావుకు వివరించారు. ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలతో పాటు ప్రజలలో చైతన్యం కల్పించే



దిశగా స్కోప్ సంస్థ మండల కేంద్రాలలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను వారికి తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ గురువారావు బాల్య వివాహాలు,బాల కార్మిక నిర్మూలన,విద్యార్థుల పునప్రవేశం వంటి అంశాలలో స్కోప్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి

**-ముధోల్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పడకండి రమాదేవి**

లోకేశ్వరం,అక్టోబర్ 25 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని ముధోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పడకంటి రమాదేవి డిమాండ్ చేశారు. శనివారం లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామంలో పర్యటించి రైతులతో కలిసి ముచ్చటించారు. అకాల వర్షాలతో పంట చేనులలో కల్లాలలో వద్ద మొక్కజొన్న పంటను పెట్టుకొని ప్రతిరోజు బిక్కు బిక్కుమని కాలం వెల్లదిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలంలో పర్యటించి మొక్కజొన్న కొనుగోలు వెంటనే ప్రారంభిస్తామని చెప్పినా ఇప్పటివరకు ప్రారంభించ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ముందు చూపుతో ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించేదని ప్రస్తుత రేవంత్



ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తు మొక్క జొన్న కొనుగోళ్లను ప్రారంభించడం జరగలేదని ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. వారితోపాటు గంగాధర్ రెడ్డి, దత్తు, నరసయ్య, పరమేశ్వర్, బాబు ఉన్నారు.

# పీచర గ్రామంలో గాలికుంటు వ్యాధుల వ్యాక్సినేషన్


నేరడిగొండ అక్టోబర్ 25(నిజం న్యూస్, ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ మండలం పీచర గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో 110 పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ ఇచ్చారు. మండల పశువైద్యాధికారి డా.రాథోడ్ జీవన్ గ్రామస్తులకు గాలికుంటు వ్యాధి టీకాల ఆవశ్యకతను తెలియజేస్తూ పశువుల యజమానులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలను తమ పశువులకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది, వి ఎల్ ఓ వెంకటరమణ, గోపాలమిత్ర కూన సురేష్ , శివ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి...

"గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో (%×+×ూ%) ఆధునీకీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ

# అర్హులైన ప్రతి వికలాంగులకు యూడిఐడి కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలి

**- సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు**






ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)శనివారం ఆమె అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లతో యూడిఐడి కార్డుల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సీఈవో మాట్లాడుతూ, వికలాంగుల ధృవీకరణ కోసం చేపట్టే శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా సూచించారు. శిబిరాలు నిర్వహించే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు, వికలాంగులకు తగిన సౌకర్యాల ఏర్పాటుకు జిల్లా వారీగా రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులను సమర్థంగా వినియోగించి వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి వికలాంగునికి ధ్రువీకరణ పత్రం అందేలా చర్యలు తీసుకోవాలని, దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వారికి సులభంగా అందుతాయని వివరించారు. జిల్లాల వారీగా జరుగుతున్న శిబిరాల వివరాలు, హాజరైన వికలాంగుల సంఖ్య తదితర అంశాలపై అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు శిబిరాలను స్వయంగా పర్యవేక్షించాలని, స్లాట్ బుక్ చేసుకున్న ప్రతి వికలాంగునికి శిబిర వివరాలు ముందస్తుగా తెలియజేయాలని ఆదేశించారు. ఇందుకోసం స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో వికలాంగుల ధ్రువీకరణ శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలకు సుమారు 12 శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 960 యూడిఐడి కార్డులు అర్హులకు అందజేసినట్లు తెలిపారు. దశలవారీగా అర్హులైన ప్రతి వికలాంగునికి కార్డులు అందించే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.వికలాంగులందరూ శిబిరాలకు హాజరయ్యేలా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ, సంక్షేమ శాఖ, వైద్య శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్నసెల్ ఫోన్ బాధితునికి ఫోన్ అందిస్తూని జాయితీనిచాటుకున్నః విజయ్



అక్టోబర్ 25సూర్యాపేట (నిజంచేపుతాం) సూర్యాపేట : నిన్న కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ సమీపంలో ఆత్మకూరు (యస్) మండలము దాచారం గ్రామాని కి చెందిన బుడిగెబోయిన వీరయ్య అనే వ్యక్తి ఓ హోటల్ లో టిఫిన్ చేసే క్రమములో అక్కడ పార్కింగ్ చేసి ఉన్నద్విచక్ర వాహనం పై తన దగ్గర ఉన్న కవరు పెట్టి మరిచిపోయాడు. తరువాత ఏపూరు గ్రామ నివాసి అయిన నవిల విజయ్ కుమార్ పార్క్ చేసిన తన ద్విచక్ర వాహనాన్ని తెసుకెళ్ళుటకు వెళ్ళగా, అక్కడ కింద పడి ఉన్న ఒక కవరు గమనించి అందులో ఉన్నసెల్ ఫోన్ (రూ.18,000/- విలువగల), బ్యాంక్ పాస్ బుక్, ఏటీయం కార్డ్ మరియు ఐదు వందల రూపాయల నగదు ఉందని గమనించి , బాధితుని కి అందజేయాని నిర్ణయించుకొని , పోగొట్టుకున్న బాధితుని వివరాలు తెలుసుకొని వారికి అట్టి కవరును అందించి నవిల విజయ్ తన నిజాయితీని చాటుకున్నాడు. ఈ క్రమములో తను మాట్లాడుతూ గతంలో తన ఫోన్ పోగొట్టుకొని , ఆ తరువాత పోలీసులకు ఫిర్యాదు చేయగా తొమ్మిది నెలల తరువాత పోయిన ఫోన్ పోలీసుల ద్వారా పొందానని , ఫోన్ లో అనేక వ్యక్తి గత విషయాలు ఉంటాయి. కాబట్టి ఆ బాధ నాకు తెలుసని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఫోన్ పోయిందని బాధపడకుండా ఉ ండడం కంటే మీ సేవా ద్వారా కంప్లైంట్ చేస్తే పోలీసు డిపార్ట్ మెంట్ వారు తగిన సహాయం అందిస్తారని వివరిస్తూ, పోలీసు డిపార్ట్ మెంట్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాను పకడ్బందిగా సిద్ధం చెయ్యాలి





**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 25(నిజం చెపుతాం) ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో, పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2002లో రూపొందించిన ఎస్ఐఆర్ జాబితాను 2025 ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్%-%2002 మరియు ఎస్ఎస్ఆర్%-%2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారంతో క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ చేపట్టాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఎస్ఆర్ డేటాతో సరిపోల్చి, రెండింటిలోనూ ఉన్న పేర్లను మినహాయించి, 2002 తర్వాత కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలను భౌతికంగా మరోసారి ధృవీకరించాలని ఆయన సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో నిరంతర సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పద్ధతిగా అమలు చేయాలని సూచించారు. కేటగిరీ 'ఏ'లోని వివరాలను నిర్ధారించి, 'సి','డి' కేటగిరీ వివరాలతో అనుసంధానం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ప్రతిభ యూత్ ఆర్థిక సహాయం

నాగారం అక్టోబర్ 25.నిజం చెపుతాం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వంగూరి వెంకటయ్య అనారోగ్యంతో బాధ పడుతూ ఈ నెల 16న మరణించారు.శనివారం నాడు వారి దశదినం సందర్బంగా ప్రతిభ యూత్ అసోసియేషన్ వారు ఆ కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు(క్వింటా బియ్యం 5000 రూ"లు, నగదు 5000 రూ"లు).ఈ సందర్బంగా ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పేరాల గోపి మాట్లాడుతూ ప్రతిభ యూత్ 20 ఏళ్ళ ప్రయాణంలో ఈటూరు గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు చేశాం. కుటుంబ పెద్దని కోల్పోయిన ఈ కుటుంబానికి భరోసా ఇవ్వటం కోసం దైర్యం నింపటం కోసం మా యూత్ తరుపున అందరం కలిసి ఈ ఆర్థిక సహాయం చేశామని అన్నారు.ఏ కుటుంబం ఆపదలో ఉన్న ప్రతిభ యూత్ అండగా ఉంటుందని తెలియజేశారు.ప్రజలని చైతన్యం చేయటం కోసం అనేక రకాల అవగాహనా కార్యక్రమాలు మరియు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయటంలో యూత్ ముందు ఉంటది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బోడ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి వంగూరి అవిల్లమల్లు నాగారం మండలం పెయింటర్ యూనియన్ అధ్యక్షులు వంగూరి కుమార్ ప్రతిభ యూత్ మాజీ అధ్యక్షులు వంగూరి బాలరాజు,వంగూరి మహేష్,యల సమ్మయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దేవి సందీప్,యూత్ సభ్యులు సర్వీ యాదగిరి,పేరాల ఉపేందర్,దర్గస్వామి,సురేష్ గ్రామ వాసులు యల పాపయ్య,యాదగిరి,అవిలయ్య పరుశరాములు,ఎల్లయ్య, వెంకన్న కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాదా విసరణ





**- గురు స్వామి చిన్నపల్లి శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, అక్టోబర్ 25/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణం లో శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం అన్న ప్రసాదం విసరణ చేయడం జరిగినది అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యుడు చిన్నపల్లి శ్రీను గురు స్వామి ధర్మపత్ని వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి,, గురు స్వామిలు కొత్తూరు వెంకటేశ్వర్లు , చిట్యాల శ్రీను , సైదిరెడ్డి గురు స్వామి, అయ్యప్ప స్వాములు మన్నేం దుర్గారావు,యారవ సురేష్ డాక్టర్ సైదులు ,నటరాజ్, రామకృష్ణ, పెద్దిరాజు,నాగరాజు,గుంజసురేష్,రాకేష్, తిరుపతిరావు,మచ్చ శ్రీను, పొన్నం సుఖేందర్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలి

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**





ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 25(నిజం చెపుతాం) శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పలువురు ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా మండలాలవారిగా ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉ ండాలని చెప్పారు. నుమతులు లభించిన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, ఇతర ముడి పదార్థాల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దశలవారీగా నిర్మాణ పనులు సంబంధిత అప్లికేషన్ లో పొందుపరుస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి





**-భక్తి శ్రద్ధతో మహిళలు ప్రత్యేక పూజలు .**

నేరేడుచర్ల, అక్టోబర్ 25 /నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మండలంపట్టణంలో దిర్శించర్ల శివాలయంలో,పాతనేరేడుచర్ల అభయ ఆంజనేయ స్వామి దేవాలయం, పట్టణంలోశ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి శివాలయంలో నాగుల చవితి పండుగను శనివారం ఘనంగా మహిళలు నిర్వహించారు భక్తిశ్రద్ధలతో వేకో జామన మహిళలు శివాలయం నాగ దేవత పుట్టల వద్ద పాలు పోసి నాగదేవతకి ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది . భక్తి శ్రద్ధలతో మహిళలునాగదేవతకు పాలు పోసి ఒక్కపొద్దులు ఉంటారు నాగదేవతకుపూజలుచేసే మహిళలు నాగదేవత మమ్మల్ని చల్లంగా చూడమనిభక్తిశ్రద్ధలతోకోరుకుంటారు. ఈకార్యక్రమంలోనాగదేవతకు అ లయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలుఅభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శివాలయం ధర్మకర్త రాచకొండ రామ కోటేశ్వరరావు పరిరక్షణలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది.

# ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయించడం ఉత్తమం

**- పరిశు వైద్యాధికారి డాక్టర్**
**- పశు సహకారాలు సంధ్య**



ఇచ్చోడ అక్టోబర్ 25,(నిజం చెపుతాం): ఇచ్చోడ మండలం కేంద్రంలోని కోకస్మన్నూర్ గ్రామంలో శనివారం గేదెలు మరియు గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టీకాలు వేయడంతో పాటు అదేవిధంగా పశువులకు ఆధార్ చేవి పోగులను కూడా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ గోవింద నాయక్, పశువు సహకరులు సంధ్యతోపాటు, పశు వైద్య సిబ్బంది, రమేష్, శేఖర్ శ్రీనివాస్, గంగయ్య ,తో పాటు పాడి రైతులు, గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలోని కొలువైన దేవతామూర్తులు.

**- అక్టోబర్ 26 నుండి 28 వరకు శ్రీ రామ యజ్ఞ మహోత్సవాలు.**



నేరేడుచర్ల,అక్టోబర్ 25 /నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో కార్తీకమాసం సందర్భంగా శ్రీ రామ యజ్ఞ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శనివారం తెలిపారు,ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఈనెల 26న ఆదివారం దాతల సహకారంతో ఏర్పాటుచేసిన స్వామివారి నూతన ఉత్సవ విగ్రహాలు రామ దండం ఉ దయం7-00 గంటలకు పాత రామాలయం నుండి గుడి ఆవరణలోకిఊరేగింపు గా తీసుకొని రావడం,రామదండానికి అభిషేకం,స్వామివారికి నూతన వెండి యజ్ఞోపవీతం,ఆంజనేయ స్వామికి మకర తోరణం కిరీటం గధ సమర్పణ రెండవ రోజు 27 న సోమవారం రామదండానికి అభిషేకం రాముల వారి నూతన ఉత్సవ విగ్రహాలకి గులాబీ పూలతో అష్టోత్తర పూజ,మూడవ రోజు 28న మంగళవారం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన ఆంజనేయ స్వామి కి పంచామృత అభిషేకాలు అరటికాయలతో అలంకారం అనంతరంశ్రీరామ యజ్ఞం ,గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో ఉ ండాలని రామరక్షా మన మీద ఉండాలని రామదండానికి విశేష అభిషేకాలు హెూమం అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండ రాముడి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు సమావేశంలో తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



కోదాడ, అక్టోబర్ 25 ( నిజం చెపుతాం ) కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలు శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారుజాము నుంచే మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టలో పాలు పోసి స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల పండువగ జరిపారు.భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మొదటి రోజుఘనంగా మెగా జాబు మేళ నిర్వహించారు

హుజూర్ నగర్ అక్టోబర్ 25 నిజం చెపుతాం న్యూస్ పెరల్స్ స్కూల్లో మెగా జాబు మేళ నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించిన మన పౌరసరఫరాల మరియు భారీ నీటిపారుదల శాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులకు జాబు మేళ అవకాశం కల్పించారు ఈ అవకాశం కోసం తెలంగాణ వ్యాప్తంగా విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ అవకాశం కల్పించిన ఉత్తంకుమార్ రెడ్డి కి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మాకు అప్పజెప్పిన పుడ్డు శిక్షణలో క్రమబద్ధులమై పాటిస్తున్నాము ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఆర్గనైజర్ శ్రీధర రామస్వామి మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు ఐ ఎన్ టి యు సిహుజూర్నగర్ బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఐ ఎన్ టి యు సి హుజూర్నగర్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి ఐ ఎన్ టి యు సి



హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అంజన పల్లి సుదర్శన్ పట్టణ అంబేద్కర్ యువజన అధ్యక్షులు మీసాల శరత్ బాబు దేవారం ప్రభాకర్ రెడ్డి బెల్లంకొండ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 27న వైన్ షాపులకు డ్రా

**- ఎక్సైజ్ సిఐ బధ్య నాథ్ చౌహన్...**

మాడ్గుల అక్టోబర్ 25( నిజం చెపు తాం): ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్,మాడ్గుల,కడ్తాల్, తలకొండపల్లి 17 మద్యం దుకాణాలకు గాను 642 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సీఐ బధ్య నాద్ చౌహన్ చెప్పారు. ఆమనగల్ ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2025- 2027 సంవత్సరానికి గాను సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 23 వరకు దరఖాస్తు స్వీకరించినట్లు ఆయన చెప్పారు.ఈనెల 27న నేషనల్ హైవే 44 శంషాబాద్ మల్లికా కన్వెన్షన్ హాల్ లో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా లక్కీ డ్రా తీయబడును.టెండర్ లో దరఖాస్తు చేసుకున్న వాళ్లందరు ఈనెల 27న ఉదయం 9




గంటల వరకు దరఖాస్తుదారులకు కేటాయించిన ఎంట్రీపాస్ తీసుకొని సకాలంలో హాజరు కాగలరు.

# జనరల్ ఆసుపత్రిలో రేడియాలజిస్ట్ డాక్టర్. లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది

అక్టోబర్ 25 సూర్యాపేట (నిజం చెపుతాం) అన్ని జబ్బులకు సరిపడా మందులు లేక ప్రవేట్ మెడికల్ షాప్ మందులే ఆధారంసూర్యాపేట గత రెండు మూడు నెలల నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రేడియాలజిస్ట్ లేక స్కానింగ్ సౌకర్యం దొరకక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు శనివారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ముందు నిరసన వ్యక్తం చేసి రోగుల బంధువులు అనంతరం విలేకరులతో మాట్లాడారు. జర్నల్ ఆస్పత్రిలో డాక్టర్లు పిస్క్రిప్షన్ షీట్ పై రాసే మందులు ఆస్పత్రిలో అన్ని దొరకడం లేవని ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సిన అవసరం వస్తుందని రోగులకు సంబంధించినటువంటి అన్ని మందులను పూర్తిగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నటువంటి అన్నిపీహెచ్ సిలో సరియైన వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక మంత్రి,




జిల్లా కలెక్టర్ ల ను ప్రజలు కోరుతున్నారు . అన్ని పీహెచ్ సీ లలో అరకొర సిబ్బందితో నడుస్తున్నాయని వర్షాకాలం వచ్చిందంటే సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొని ప్రవేట్ హాస్పిటల్స్ ని స్కానింగ్ సెంటర్ల నీ ఆశ్రయించాల్సిన అవసరం రావద్దని ప్రజలు కోరుకుంటున్నాను

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలాదేవి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిధిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్యామలాదేవి 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఆమె చేసిన కృషిని కొనియాడుతూ సాయిబాబా ఆమెను ఘనంగా సన్మానించారు.అనంతరం ఉపాధ్యాయులందరూ సాయిబాబా ను సన్మానించి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సరిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ,ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య ,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు, నరహరి,



రాంభూపాల్ రెడ్డి, మాణిక్యం, జె.శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీణమ్మ, సయ్యద్, టియూపిఎస్ అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి మన్యంకొండ, శివ శంకర చారి, ఖాజాగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మండలంలోని క్రియాశీల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయంలో భక్తుల పూజలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ చందానగర్ లో గల వేముకుంట, చందానగర్ లోని శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయం, లో శనివారం రోజు నాగులచవితి ఉత్సవ%శీ% సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్దలతో షుమారు 1000 వెయ్యి మంది భక్తులు ఉదయం 5. 00 గంటలనుండి మధ్యాన్నం 02.00 గంటలవరకు నాగదేవతకు, సుబ్రహ్మణ్యస్వామికి పాలతో అభిషేకించి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ ట్రస్టీ గుఱ్ఱపు రవీందర్ రావు ,విజయ లక్ష్మి,, దేవాలయ అర్చకులు నాగేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు



అందజేశారు. మరియు పూజకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికేపూడి గాంధీ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శనివారం నాడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో గల శ్రీ బాలాజీ మందిర్ లో జరిగిన పూజా కార్యక్రమంలో హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు , పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ ఇబ్రహీం, ఓ వెంకటేష్, నటరాజ, మార్వాడీ సమాజ్ సభ్యులు



తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**- అన్ని దానముల కన్నా రక్తదానం మహాదానం.**
**- పి. సంతోష్. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నేలకొండపల్లి.**

పాలేరు, నెలకొండపల్లి. అక్టోబర్ 25 ( నిజం చెపుతాం న్యూస్ ) పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 31న నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, డెంగ్యూ వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం అత్యవసరమవుతుందని ఆయన పేర్కొన్నారు.బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు తక్కువగా ఉండడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి బాధితులకు మన రక్తదానం ప్రాణదానం




అవుతుంది అని ఎస్సై సంతోష్ అన్నారు.ఈ రక్తదాన కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ప్రజలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన కోరారు.

# రైతుల ఆశలపై నీళ్లు

**- అకాల వర్షాలతో అల్లాడుతున్న రైతన్నలు**
**- వరుస తుఫాన్లతతో రైతన్నలు కన్నీటి పర్యంతం**
**- కళ్లముందే కనుమరుగవుతున్న మిర్చి పంటలు**
**- ఇప్పటికే తీవ్ర నష్టాల పాలు**

చర్ల, అక్టోబర్ 25(నిజం చెపుతాం)వరస తుఫాన్లతో రైతన్నలు అల్లాడిపోతున్నారు.వరి, మొక్క జొన్న మిర్చి పంటలు సాగుచేసిన రైతులు వర్షం చేస్తున్న నష్టంతో కన్నీటి పర్యంతం అవుతున్నారు... లక్షలాది రూపాయలు పెట్టుబడి రూపంలో అప్పులు తెచ్చి సాగుచేస్తున్న పంటలు కళ్లముందే క"న్నీటి పాలవ్వడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.పంట సాగు మొదలైన నాటి నుండి వర్షాలు ఏకధాటిగా కురుస్తుండడంతో అన్నదాతలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికే చర్ల మండలంలో వందలాది ఎకరాల నష్టం వాటిల్లిందనే చెప్పాలి! దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.చేసిన అప్పులు ఎలా చెల్లించాలో తెలియక లోలోపలే కుమిలి పోతున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మిర్చి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.మిర్చి రైతులకు తీవ్రం నష్టం వర్ష తుఫాన్లతో మిర్చి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.లక్షలాది రూపాయలు ఖర్చు చేసి మిర్చి నారు పెంచి ఏత వేసిన నాటి నుండి వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో ఇప్పటికే వేసిన మిర్చి పంటలు చనిపోయింది మళ్ళీ వెయ్యడానికి మిర్చి నారు మల్ల మీదనే మచ్చ తెగులు. కుళ్ళు తెగులు వచ్చి నారు కూడా దొరకని పరిస్థితి



ఏర్పడింది. దీంతో మిర్చినారుకు డిమాండ్ పెరిగి అవకాశం కూడా ఉందని రైతులు తెలుపుతున్నారు. దీంతో మిర్చి రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.ఇప్పటికే చేసిన అప్పులు ఎలా చెల్లించాలో తెలియక మళ్ళీ నారు ఎక్కడి నుండి తెచ్చి మొక్క ఏత వెయ్యాలో తెలియని సందిగ్దంలో పడ్డారు. మిర్చి పంట దెబ్బతిన్న రైతులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు.. ఆదిలోనే లక్షల్లో అప్పులు చేశామని ఇప్పుడు ఎలా తిరిగి చెల్లించాలో తెలియడం లేదని వాపోతున్నారు.. గత ఏడాది సైతం మిర్చి రైతులకు తీవ్ర నష్టం గత ఏడాది సైతం మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు.లక్షలాది రూపాయలు వెచ్చించి మిర్చి పంట సాగు చేస్తే కనీస మద్దతు ధర రాక పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని చెప్పాలి! దీంతో రైతులు తీవ్ర అప్పులపాలైయ్యారు..... చాలా మంది రైతులు గత ఏడాది చేసిన అప్పులు ఈ ఏడాదైనా తిరిగి చెల్లించాలని భావించినప్పటికీ వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో ఈ ఏడాది సైతం అన్నదాతలు తీవ్రంగా నష్టపోనున్నారు.. అధిక దిగుబడులు ఉన్నప్పటికీ ధరలు లేకపోవడంతో 6 వేలకు సైతం కష్టపడి పండించిన పంటను

# సిపిఐ పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలు జయప్రదం చేయండి..



**- సిపిఐ రాష్ట్ర వర్గ సభ్యులు కల్లూరి..**

చర్ల అక్టోబర్ 25 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్రవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శనివారం శత జయంతి ఉత్సవాల ప్రచారాన్ని చర్లలో ఇంటింటికి



ప్రచారాన్ని నిర్వహిస్తూ మీయొక్క సహకారాన్ని పార్టీకి అందించాలని విరాళాల సేకరణ ప్రారంభించారు. అనంతరం సిపిఐ మండల ఆర్గనైజర్ గా ఎస్కే హుస్సేన్ జాకీర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నూప పోతయ్య సహాయ కార్యదర్శి కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ. సీనియర్ నాయకులు నూప తిరుపతిరావు. కోడి రెక్కల రాజారావు ఎస్కే జాకీర్ హుస్సేన్ . నూప రాము. మోట్ల రాజు. కుసం ప్రసాద్. తదితరులు ఈరోజు జరిగిన ప్రచారం. విరాళాల సేకరణలో పాల్గొన్నారు

# "సుభాస్ హెయిర్ సలోన్" ప్రారంభించిన మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శివాజీ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన "సుభాస్ హెయిర్ సలోన్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సలోన్ యజమాని జగదీష్ లి రవి యాదవ్ ని ఆహ్వానించగా, రవి యాదవ్ ఆహ్వానాన్ని స్వీకరించి, ప్రారంభోత్సవ రిబ్బన్ కట్ చేసి, యజమానిని అభినందించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ వ్యాపారాలు ప్రారంభించడం ఆనందదాయకమని, ఇలాంటి వ్యాపారాలు సమాజ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. అలాగే జగదీష్ కి భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు,





వ్యాపారవేత్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుడు జాదవ్ సంతోష్ ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

నేరడిగొండ అక్టోబర్ 25(నిజం న్యూస్, ప్రతినిధి): నేడు నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామానికి చెందిన యువ నాయకుడు జాదవ్ సంతోష్ గారి తల్లి ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ రోజు వారి ఇంటికెళ్ళి పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బాసర ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలి

**- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం) బైంసా బాసర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం ఏంటని రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ బైంసా విలేకరుల సమావేశంలో శనివారం మాట్లాడుతూ టీజీవిపి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. బాసర ఒడిలో ఇలాంటి పనులు చేయడమేంటని ఆయన ప్రశ్నించారు. అలాంటి వ్యక్తిపై వెంటనే చర్యలు చేపట్టాలని, మరో ఉపాధ్యాయుడు ఇలాంటి పనులు చేయకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ రాజు ప్రమోద్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డ పైనే లారీలు

ఇచ్చోడ అక్టోబర్ 25,(నిజం చెపుతాం): ఇచ్చోడ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో శనివారం రెండు వరసల రహదారిపై లారీ డ్రైవర్లు లారీలను దర్జాగా తెలుపుతున్నారు. దీనివల్ల రాకపోగాలతో పాటు ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతుందని వాహనదారులు, పాదాచార్యులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికన్నా గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై వాహనాలు నిల్పకుండా నివారించాలని, అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



# చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం





**- పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి యువతకు అవగాహన కల్పించిన**
**- మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిసత్యనారాయణ:మణుగూరు, అక్టోబర్ 25(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో .ప్రభుత్వ నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా అక్రమ రవాణాను అడ్డుకుంటూ ప్రజలకు ఇటు యువతకు అవగాహన కల్పించేందుకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ రహితంగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు.మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడి యాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగబాబు,ఎస్సై నగేష్, సిబ్బంది ఇంకా వివిధ కాలేజీల యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా అటవీ, వన్యప్రాణి సంరక్షణపై అవగాహన కార్యక్రమం





**- వెంకటాపూర్ తండాలో స్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

అక్టోబర్ 25( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం ) :నిర్మల్ జిల్లా మామడ మండలం నల్లుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ తండాలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, నిర్మల్ అటవీ శాఖ సంయుక్తంగా అటవీ మరియు వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. రాధిక పాల్గొని గిరిజనులకు అటవీ, వన్యప్రాణుల సంరక్షణపై చట్టపరమైన అవగాహన కల్పించారు. అటవీ మరియు వన్యప్రాణుల రక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48(ఏ), 51(ఏ) ప్రకారం ఇది ప్రతి భారతీయుని ప్రాథమిక కర్తవ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నాగిని భాను, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజలింగం, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు రామకృష్ణ (నిర్మల్), శ్రీనివాసరావు (దిమ్మదుర్తి), అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ లింగాగౌడ్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నజీర్ ఖాన్, అడ్వకేట్ రమణారావు, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ ప్రతినిధి వెంకట్, గ్రామ ప్రజలు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.
అనంతరం అటవీ మరియు వన్యప్రాణుల ప్రాముఖ్యతను తెలియజేసే పోస్టర్‌ను విడుదల చేశారు.

# తెలుగు మాతృశ్రీ సేవా అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక

**- సంచలనాత్మక కథనాలకు కేరాఫ్**
**- వెల్లువెత్తుతున్న అభినందనలు**



పాలేరు, అక్టోబర్ 25 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ జాతీయ కవి సమ్మేళనం తెలుగు మాతృశ్రీ సేవా అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ, సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల అక్టోబర్ 26 ఆదివారం రోజున ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయం బస్ డిపో రోడ్డులో జరిగే జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు.వి.రత్నం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆయనకు ప్రధానం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో జాతీయ కవి సమ్మేళనం నిర్వహించబడును. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను ఆయన అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం ఆయన లక్షణం.. అక్రమార్కులబెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఆయన ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఈ నెల 27న మద్యం దుకాణాలకు డ్రా

**- ఆమనగల్ ఎక్సైజ్ సిఐ బధ్య నాథ్ చౌహన్...**




మాడ్గుల అక్టోబర్ 25( నిజం చెపు తాం): ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్,మాడ్గుల,కడ్తాల్, తలకొండపల్లి 17 మద్యం దుకాణాలకు గాను 642 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సీఐ బధ్య నాద్ చౌహన్ చెప్పారు. ఆమనగల్ ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2025- 2027 సంవత్సరానికి గాను సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 23 వరకు దరఖాస్తు స్వీకరించినట్లు ఆయన చెప్పారు.ఈనెల 27న నేషనల్ హైవే 44 శంషాబాద్ మల్లికా కన్వెన్షన్ హాల్ లో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా లక్కీ డ్రా తీయబడును.టెండర్ లో దరఖాస్తు చేసుకున్న వాళ్లందరు ఈనెల 27న ఉదయం 9 గంటల వరకు దరఖాస్తుదారులకు కేటాయించిన ఎంట్రీపాస్ తీసుకొని సకాలంలో హాజరు కాగలరని సూచించారు.

# రాజీవ్ గాంధీ యూనివర్శిటీలో ఎస్.ఎ.ఇ ఇండియా క్లబ్ ప్రారంభం



అక్టోబర్ 25 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్‌లో ఎస్.ఎ.ఇ (సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్) ఇండియా కాలేజియేట్ క్లబ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, లార్విన్ ఏఐ సహ వ్యవస్థాపకుడు వైఘారెడ్డి ప్రధాన అతిథులుగా హాజరయ్యారు.ఈ క్లబ్ ప్రారంభం ఆటోమోటివ్ ఇంజినీరింగ్ రంగంలో విద్యార్థుల ప్రతిభా వికాసానికి, సాంకేతిక పోటీలు మరియు పరిశ్రమ ఆధారిత అభ్యాసానికి మార్గం సుగమం చేస్తుందన్నారు ప్రొఫెసర్ గోవర్ధన్. విద్యా జ్ఞానం మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో ఎస్.ఎ.ఇ వంటి సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వైఘారెడ్డి మాట్లాడుతూ, ఏఐ మరియు టెక్నాలజీ ఇంజినీరింగ్ రంగాన్ని వేగంగా మారుస్తున్నాయని, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. క్లబ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు.ఇంజినీరింగ్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె. మహేష్ కొత్త క్లబ్ పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఇది విద్యార్థులను అనుభవజ్ఞులైన నిపుణులతో అనుసంధానించే వేదికగా నిలుస్తుందన్నారు. ఫ్యాకల్టీ సలహాదారు రాహుల్, ఎస్.ఎ.ఇ ద్వారా విద్యార్థులు పొందగల విద్యా, ఆచరణాత్మక అవకాశాలను వివరించారు.మెకానికల్ శాఖ అధ్యక్షుడు చరణ్ రెడ్డి మాట్లాడుతూ, విభిన్న విభాగాల మధ్య సహకారం, ఆవిష్కరణలకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విఠల్, శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..**

పాలేరు, కూసుమంచి. అక్టోబర్ 25 ( నిజం చెపుతాం న్యూస్ ) 25-10-2025 ఖమ్మం నగరంలోని యం.యన్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన బోగ్గవరపు శ్రీనివాసరావు-కమల కుమారుని రిసెప్షన్ వేడుకలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని, నూతన వధూవరులు ప్రదీప్-నాగజ్యోతి లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైరా టీపిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మైనారిటీ అధ్యక్షులు హుస్సేన్, మంకెన వాసు, కోపుల చంద్రశేఖర్, మద్దినేని రమేష్, కేతినేని వేణు తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపేట హెూటళ్లపై పురపాలక సంఘ అధికారుల ఆకస్మిక దాడి



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 ( నిజం చెపుతాం)పట్టణంలోని జిశాన్ మరియు హిమాలయ రెస్టారెంట్లలపై ఆకస్మిక దాడులు చేసి పురపాలక అధికారులు ఆహార పదార్థాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి పరిశీలనలో భాగంగా స్థానిక జీషన్ రెస్టారెంట్లలో చికెన్, మటన్ మరియు చేపల మాంసం లను పరిశీలించగా చేపల మాంసంలకు ఎలాంటి పరిమితి గడవు లేకుండా ఫ్రిజ్లో ఉంచారు. అలాగే తాజా చికెన్ మరియు మటన్ మాంసంలను ఫ్రిజ్లో నిలువ చేశారు. అదేవిధంగా స్థానిక హిమాలయ రెస్టారెంట్లో పరిశీలన చేయగా ఉడకబెట్టి కాల్చిన చికెన్ ఫ్రిడ్జ్ లో ఉన్నట్లు పరిశీలించడం జరిగింది. ఇట్టి పరిశీలనలో భాగంగా చికెన్ మాంసంను కాల్చి ఫ్రిడ్జలో నిలువ చేసి అదే మాంసంను ప్రజలకు సరఫరా చేస్తున్నట్టు తేలింది. ఇందులో భాగంగా పై రెస్టారెంట్ లోని చేపల మాంసం మరియు కాల్చిన చికెన్ మాంసం శాంపిలను సీజ్ చేసి హైదరాబాద్ ల్యాబ్ కి పంపించడం జరిగింది. ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత దానికి తగినట్లుగా రెస్టారెంట్ పై చర్యలు తీసుకోబడునని తెలియజేయడం జరిగింది. అలాగే ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించగలరని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య గారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ గారు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య గారు మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగర్ అభివృద్ధి దిశగా మరో ముందడుగు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25 (నిజం చెపుతాం ):-నిజామాబాద్ జిల్లా లో నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన లో చేసిన పాల్గొన్నారు ధన్‌పాల్ సూర్యనారాయణ నిజామాబాద్ నగర అభివృద్ధి దిశగా మరో ముందడుగు!ఈ రోజు నగరంలోని పలు ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే.ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎమ్మెల్సీమహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎన్ యు డి ఎ చైర్మన్.కేశవ్ వేణు హాజరయ్యారు.ఈ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను ఎన్ యు డి ఎ (నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ).ద్వారా కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ం"ప్రజల ఆశయాలునెరవేర్చడం,నగరంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా ధ్యేయం.ప్రతి వార్డు,ప్రతి వీధిలో మౌలిక వసతులు అందించడమే నా లక్ష్యం.ఇందూరు నగరం లో డ్రెయిన్ లేకపోవడం,రోడ్లు బాగాలేకపోవడం వంటి సమస్యలు ఉండకూడదు.ప్రతి కుటుంబానికి నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందే వరకు నేను విశ్రాంతి తీసుకోను"అని అన్నారు.ఈ కార్యక్రమాలలో నగరంలోని ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేని అభినందించారు.

# నారాయణపేట జిల్లా కేంద్రానికి మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 ( నిజం చెపుతాం) మన్యంకొండ నుండి నారాయణపేటకు వెళ్లే మార్గంలో మరికల్ వద్ద మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ పై ఒక చోట లీకేజీ ఏర్పడినందున, దెబ్బతిన్న పైపును తీసివేసి కొత్త పైపు అమర్చాల్సిన అవసరం ఉంది. అందువల్ల శుక్రవారం సాయంత్రం నుండి శనివారం సాయంత్రం వరకు నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది. ఈ మరమ్మత్తు పనుల కారణంగా నీటి సరఫరా నిలిచే ప్రాంతాలు:మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీరు అందే క్రింది ప్రాంతాలకు సరఫరా నిలిపివేయబడుతుంది:అసెంబ్లీ నియోజకవర్గాలు:దేవరకద్ర, నారాయణపేట, మక్తల్పూర్తిగా ప్రభావిత మండలాలు:దేవరకద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్దపాక్షికంగా ప్రభావిత మండలాలు:కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడా మొత్తంగా 245 గ్రామాలు మరియు 3 మున్సిపాలిటీలు ఈ ప్రభావిత పరిధిలోకి వస్తాయి.కావున ప్రజలందరూ సహకరించగలరని మనవి. నీటిపారుదల అధికారి డి శ్రీనివాసు పత్రిక ప్రకటన చేశారు

# వెలుగుట్ట ఈవోగా పెద్ది శ్రీకాంత్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 నిజం చెబుతాం ఉప్పల్ వెలుగుట్ట మల్లికార్జున స్వామి ఆలయం ఈవోగా శ్రీకాంత్ పెద్ది గారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పెద్ది గారి శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ ధర్మకర్తల మండలి భక్తుల సహాయ సహకారాలతో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు భక్తులు ధర్మకర్తల మండలి సభ్యులు తనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు,

# మందమూల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ ( బిసి )నాయకుడు గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 నిజం చెబుతాం ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలలో సీనియర్ కాంగ్రెస్ బీసీ నాయకులు గరక సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ వినేష్ కొంగల శ్రీధర్ శ్రీధర్ రెడ్డి బి రవి ఏరువ అశోక్ వినయ్ రెడ్డి గరిక రాజేశ్వరి శ్రీలత యాదవ్. రాజేష్ నవీన్ నరేష్ శ్రీనివాస్ మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల పై నిరంతరం తనిఖీ చెయ్యండి



**- ఉప్పల్ రవాణా కార్యాలయం అధికారికి సిపిఐ వినతి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 నిజం చెబుతాం కర్నూలు లో జరిగిన బస్సు ప్రమాదం చాలా బాధాకరమని దానికి గల కారణం ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యల నిర్లక్ష్య వైఖరి వెంటనే అలాంటి ట్రావెల్స్ మన పరిధిలో ఉంటే చట్ట పరమైన చర్యలు తీసుకోవల్ని నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఉప్పల్ లో గల ఆర్ టి ఏ కార్యాలయంలో అధికారి ఏం. రవీందర్ రెడ్డి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి సత్య ప్రసాద సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ లు మాట్లాడుతూ కర్నూల్ సంఘటన చాలా బాధాకరమని,ఆ ప్రమాదం సంఘటనతోనైనా అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ చేసే మోసలను గ్రహించి మరోసారి ఇలాంటి ప్రమాదం జరగకుండా ఇక్కడి ట్రావెల్స్ యాజమాన్యలను పిలిపించి తగు సూచనలు చెయ్యాలని ఎవ్వరు కూడా నకిలీ రిజిస్ట్రేషన్ లేకుండా నకిలీ లైసెన్స్ గల డ్రైవర్లను పెట్టకుండా ఇతర రాష్ట్రాల పెర్మిషన్ తో ఇక్కడ నడపకుండా చెయ్యాలని అదేవిధంగా తనిఖీలు చేసి ఫిట్నెస్ లేని ట్రావెల్ బస్సులను సీజ్ చేయాలని వారు కోరారు.రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ పై నిఘా ఉంచి అవకతవకలు లేకుండా చూస్తామని దానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఉప్పల్ మండల్ సహాయ కార్యదర్శి బషీర్ అలీ కౌన్సిల్ సభ్యులు రాములు మల్లేష్ సిపిఐ %ావఎతీమ్ఠతీఎ% కౌన్సిల్ సభ్యులు బాపు రాజు మహేష్ జి ఐలయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా రామంతపూర్ చిన్న చెరువు

**- చెత్తాచెదారం మూగజీవాల కళేబారాలతో అలంకరించబడినటున్న వాకింగ్ ట్రాక్**

**- సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ రాజును ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలిసిన పీపుల్స్ ఫోరం అధ్యక్షుడు అడ్వకేట్ గిరిబాబు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 నిజం చెబుతాం గుర్రపు డెక్క తో కప్పబడింది చెత్త చదారంతో నింపబడింది, చనిపోయిన మూగజీవాల కళేబరాలతో అలంకరించబడిన వాకింగ్ ట్రాక్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని శనివారం డిప్యూటీ కమిషనర్ రాజు ఉప్పల్ సర్కిల్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది అలాగే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలిసి చెరువు పూడిక చెరువు కానుకొని ఉన్న నిర్మానుషముగా మారిన చెట్లను వెంటనే తొలగించాలని వాకింగ్ ట్రాక్ను ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలి అని వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజు రామంతపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు బిక్షపతి రజక సంఘం నాయకులు నడిగోట్టి చంద్రం లకు ప్రత్యేక ధన్యవాదాలు

# అంగరంగ వైభవంగా మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో 50 కేజీల కేక్ కట్ చేసిన పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 నిజం చెబుతాం

మన ఆశకిరణం ఉప్పల్ నియోజకగవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పల్ ముద్దుబిడ్డ పరమేశ్వర్ రెడ్డి జన్మదినవేడుకలు ఘనంగా జరిగాయి 50 కేజీ ల కేక్ నీ ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హబ్సిగూడ డివిజన్ నేత ఆకారపు అరుణ్ పటేల్ కట్ చేయించడం జరిగింది డప్పు మేళాలతో బాణాసంచాతో గజమాలతో మందముల పరమేష్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన



యువజన కాంగ్రెస్ నాయకులు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

# కోటగడ్డ శివాలయంలో నాగుల చవితి రోజున నాగదేవత ప్రత్యక్షం

**-భక్తులు పూజలు.**



బయ్యారం:అక్టోబర్.25(నిజం చెపుతాం)మండలంలోని కోటగడ్డ పంచాయతీ పరిధిలో కాకతీయుల కాలం నాటి శివాలయం ఉంది.ప్రతి నాగుల చవితి రోజు నాగదేవతకు ఈ గుడిలో భక్తులు పాలు పోసి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది.శనివారం నాగుల చవితి సందర్భంగా భక్తులు శివాలయంలో శివలింగం,శివుడికి పాలు పోసి పూజల చేసిన సందర్భంగా గుడిలోకి నాగుపాము ప్రత్యక్షమై భక్తులకు కనువిందు చేసింది. అక్కడికొచ్చిన నాగుపామును చూసి భక్తులు మొక్కులతో పూజించి తరించారు.పురాతన ఆలయంలో కాకతీయ రాజుల కాలం నుండి పూజలందుకుంటున్న భక్తుల కోరిన కోర్కెలు తీర్చుతాయనే నమ్మకంతో భక్తులు ఎక్కువ సంఖ్యలో ఇక్కడికి వస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

# మల్లాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 25 నిజం చెబుతాం హైదరాబాద్ మెట్రో వాటర్ సెవరేజ్ బోర్డ్ నిధులతో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో 8 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి పనులకు 4.10 లక్షల రూపాయలుతో తాగునీటి పైపు లైను పనులకు 20.50 లక్షల రూపాయలతో న్యూ భవాని నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జల మండలి మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక కాలనీ వాసులు దుల్మిట్ట దయాకర్ రెడ్డి బాను చందర్ రెడ్డి కటర్ల శేఖర్, ధర్మారెడ్డి, మెయిన్ పాషా, శ్రీనివాస్ రావు, రాఘవచారి, ఇస్మాయిల్, ప్రదీప్, ముబీన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, అల్లాడి కృష్ణ యాదవ్, ఉస్మాన్, శ్రీశైలం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎల్ ఎన్ ఎస్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ




యాదగిరిగుట్ట,అక్టోబర్ 25(నిజంచెపుతాం)పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆరుట్ల కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో సంస్కృతిక కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు . చదువులో రాణించేందుకు విద్యార్థులు ముందు నుంచి కష్టపడాలని అన్నారు. నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఈ ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా యాదగిరిగుట్ట ప్రింటు మీడియా యూనియన్ నేతలు హాజరయ్యారు. యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ గౌరవ అధ్యక్షులు కళ్లెం సంపత్ , యూనియన్ అధ్యక్షులు బూడిద శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ శేఖర్ , ఉపాధ్యక్షులు పుట్ట హనుమంత్, ప్రధాన కార్యదర్శి ఇండ్ల మచ్చేందర్ , కోశాధికారులు ఆరుట్ల కిషోర్ కుమార్, డంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులు బి అమర్నాథ్ , కార్యవర్గ సభ్యులు శిఖ సాయి కిషోర్ , కర్రే గణేష్ , ఓరుగంటి శివకుమార్ , తదితరులు పాల్గొన్నారు. కాగా వారిని ఎస్ ఎల్ ఎన్ ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , ప్రింట్ మీడియా యూనియన్ కోశాధికారి ఆరుట్ల కిషోర్ కుమార్ శాలువాలతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు . అనంతరం ప్రింట్ మీడియా యూనియన్ నేతలు కళాశాల ప్రిన్సిపల్ ఆరుట్ల కిషోర్ కుమార్ దంపతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపకను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జానపద, సినిమా, భక్తి పాటలపై విద్యార్థులు చేసిన డ్యాన్సులు , కామెడీ స్కిట్స్ అలరించాయి . అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆరుట్ల కిషోర్ కుమార్ కుమారులు ప్రత్యేకంగా ప్రదర్శించిన తబలా, కీబోర్డు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తులో ఎలా ఎదగాలి అనే అంశంపై మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క అభిప్రాయాలను , ఆనందాన్ని మధుర జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పలువురు అతిథులు హాజరైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తిగా పెద్ద ఎత్తున కొనసాగింది.

# లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక హక్కులను కాపాడాలని డిమాండ్

ఆలేరు,అక్టోబర్ 25 (నిజం చెపుతాం) : స్థానిక ఆర్యవైశ్య భవనంలో శనివారం సిఐటియు 11వ మండల మహాసభ మొరిగాడి రమేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా,కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కొత్త లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని తెలిపారు. ఈ లేబర్ కోడ్ల అమలుతో కార్మిక వర్గం ఎన్నో దశాబ్దాలుగా సాధించుకున్న హక్కులు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పనిగంటలను 8 గంటల నుండి 12 గంటలకు పెంచడం ద్వారా ప్రభుత్వం కార్మికులను బానిసలుగా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. గత సాధారణ సమ్మెలలో కోట్లాది మంది కార్మికులు బీజేపీ ప్రభుత్వ వ్యతిరేకంగా నిరసన తెలిపినా,ప్రభుత్వం స్పందించలేదని,రాబోయే రోజుల్లో కార్మిక వర్గం బీజేపీకి గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. అవిభజిత రంగంలోని హమాలీ, బీడీ,ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల కోసం ప్రత్యేక కాంటాక్ట్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రాన్స్‌పోర్ట్ రంగంలో తీసుకువచ్చిన కొత్త చట్టాల వల్ల డ్రైవర్లు,యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే వాటిని రద్దు చేయాలని కోరారు. మహాసభలో గౌతమి ఎక్స్‌ప్రెస్,మిషన్ భగీరథ, బజార్ హమాలి, రిసోర్స్ పర్సన్, మిడ్ డే మిల్స్, గోపాలమిత్ర, గ్రామీణ హమాలి రంగాల కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో సంఘి రాజు (కన్వీనర్),దూడల శ్రీధర్,ఎన్. ఐలయ్య,బైరపాక అశోక్,మద్యబోయిన ఉప్పలయ్య,అల్వాల యాదగిరి, పైసా రమేష్, గ్యార అశోక్, గ్యాదపాక యాదగిరి, కుమారస్వామి, కేతావత్ లక్ష్మి, సంపత్,పద్మ., పట్టణ కమిటీలో ఎన్నికైన వారిలో మురిగాడి రమేష్ (కన్వీనర్),అంగిరేకుల సత్యం, సుంకరి బాలరాజు,గొట్టిపాముల ధనలక్ష్మి, బింగి అన్నపూర్ణ, కటకం సుదర్శన్, వడ్డేమాన్ బాలరాజు, పరుష నాగరాజు, బ్రహ్మాచారి, భీష్మ చారి లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గీత సంఘం జిల్లా నాయకులు ధూపటి వెంకటేష్, ఘనగాని మల్లేశం, సాయిని కళ్యాణ్, ఎండి మసూద్, మొరిగాడి వందన, చెక్క పరశు రాములు, వడ్డేమాన్ విప్లవ్, గోపాల జగన్ తదితరులు పాల్గొన్నారు.




# కిష్టాపురం గ్రామపంచాయతీ అభివృద్ధి

**- ఇందిరమ్మ ఇండ్ల విషయాలపై విచారణ.**




గార్ల, అక్టోబర్ 25, నిజం న్యూస్:- గార్ల మండలం పెద్దకిస్తాపురం పంచాయతీలోని వివిధ వర్గాలకు చెందిన రాజకీయ ప్రముఖులు కార్యకర్తలు గ్రామస్తులు కొంతమంది పంచాయతీ కార్యదర్శి గ్రామ అభివృద్ధి విషయంలో కుంటు పడటం, కొంతమంది రాజకీయ నాయకుల మాటలు విని, అశ్రద్ధగా విధులు నిర్వహించడం భాగంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై, గ్రామ కార్యదర్శి బి. క్రాంతి పై అనేక సార్లు ఫిర్యాదు చేసినందుకు, గాను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గార్ల మంచి ఏంపిడివో, మంగమ్మ, పై అధికారులైన డిపిఓమహబూబాబాద్ ఆదేశాల మేరకు విచారణ నిర్వహించడం జరిగింది. అనేకమంది గ్రామస్తులు గ్రామపంచాయతీ విషయాల అభివృద్ధి విషయంలో ఫిర్యాదులు చేయడం జరిగినది. అట్టి రిపోర్టును పంచాయతీ డీపీఓ తదితరుల అధికారులు వెంటనే, కార్యదర్శి పై తగిన చర్యలు చూసుకుంటూ చద కిష్టాపురం అభివృద్ధికి సహకరించాలని గ్రామపుర ప్రముఖులు, సోషల్ వర్కర్, దాత, గంగావత్ రాంసింగ్ నాయక్, విజ్ఞప్తి చేశారు. రాంసింగ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం లో నేతగాని మరియమ్మ, జక్కుల బుజ్జమ్మ, మంద శివకుమారి, గంగావత్ అరుణ,గంపల కమలమ్మ, గంపల మీన, భూక్యా ఉష,ఆలకుంట వెంకటమ్మ తదితరులు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేయాలి

**- కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**- వాతావరణ పరిస్థితులపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి,**

**- వ్యవసాయ,పౌరసరఫరాలు, ప్రాథమిక సహకార, రెవెన్యూ, పోలీస్, సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో కలిసి ధాన్యం కొనుగోళ్ల నిర్వహించాలి,**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**



మహబూబాబాద్, అక్టోబర్, 25,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)ఖరీఫ్ 2025-26, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించి,రెవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, డిఆర్డీఏ, మెప్మా, గిరిజనశాఖ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ అన్నారు శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడుతూగత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ సిబ్బంది శిక్షణ తరగతులు రవాణా, గన్ని సంచులు, తార్పాలిన్లు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు, ప్రస్తుతం ప్రారంభమైన వరి కోతల వివరాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు, కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ మిషనరీస్ గన్ని సంచులు ప్రతి ఒక్కటి అందుబాటులో ఉంచుకొని రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,జిల్లాలో ఐకెపి 59, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ,168, గిరిజన కార్పొరేషన్ 13, మెప్మా 2, మొత్తం కలిపి (242) ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుండి ధాన్యమును సేకరించుటకు పక్కా ప్రణాళికతో, పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, లీగల్ మెట్రోలజీ, మార్కెటింగ్, లీడ్ బ్యాంక్, రెవెన్యూ, పోలీస్, తదితర అన్ని విభాగాల సిబ్బందిని సమన్వయపరిచి ధాన్యం కొనుగోలను విజయవంతంగా నిర్వహించాలని, రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల వద్ద రైతుల కోసం త్రాగునీరు, వైద్య క్యాంపులు, తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు,రైస్ మిల్లర్లు, లారీ ఓనర్లు, హమాలీలు, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహకులు సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించాలని ఎలాంటి జాప్యం లేకుండా ఎవరి పనులు వారు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు,స్థానిక తహసీల్దార్లు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించాలని సూచించారు,వాతావరణ వివరాలను సంబంధిత తాహసిల్దార్లు సిబ్బంది స్థానిక మండల స్థాయి గ్రామస్థాయి గ్రూపులలో వేసి రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు,పూర్తిస్థాయిలో ప్రభుత్వ సూచించిన ప్రకారం సన్న ధాన్యం దొడ్డు ధాన్యం కొనుగోళ్లకు వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అన్ని మౌలిక వసతులు కల్పించాలని, అధికారులు ఆయన ఆదేశించారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, అన్ని విభాగాల సంబంధిత సిబ్బంది అధికారులు, తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి..

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

రామగుండం అక్టోబర్ 25,( నిజం న్యూస్)నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో..తెలిపారు. తెలంగాణ పరీక్షల విభాగం డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పదవ తరగతి, ఒకేషనల్,ఓ ఎస్సిస్సి మార్చి-2026 పరీక్షలు రాసే విద్యార్థులు ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 13 లోగా ఫీజు చెల్లించాలని తెలిపారు. రూ.50.00 ఫైన్ తో నవంబర్-29 వరకు, రూ.200.00 ఫైన్ తో డిసెంబర్-11 వరకు, రూ.500.00 లేట్ ఫీజుతో డిసెంబర్-29 వరకు ఫీజు చెల్లించవచ్చని,పరీక్ష ఫీజు,దరఖాస్తుల వివరాలు సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయులు వద్ద లభిస్తాయని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125.00,ఫెయిల్ అయిన విద్యార్థులు 3 సబ్జెక్టుల వరకు రూ.110.00,3 కన్నా ఎక్కువ సబ్జెక్టులు రాసేవారు రూ.125.00 ఫీజుగా చెల్లించాలని,మిగతా వివరాలకు %ఙఙ.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ సందర్శించాలని, నోటిఫికేషన్ లో సూచించిన ఫీజు కాకుండా అదనంగా ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేయరాదని,అలా వసూలు చేసిన పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ ఆధికారి,డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 27న భూపాలపల్లి లో మద్యం షాపుల లాటరీ ప్రక్రియ

**- లాటరీ రోజు రిసీప్ట్ కమ్ ఎంట్రీ పాస్ ఒరిజినల్ తప్పనిసరి.**

**- జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం)అక్టోబర్ 25: భూపాలపల్లి జిల్లాలో 2025 నుండి 2027 సంవత్సరాలకు గాను ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ తేదీ 23.10.2025 నాటికి ముగిసింది. భూపాలపల్లి ఎక్సైజ్ యూనిట్ లోని మొత్తం (59) మద్యం దుకాణాలకు గాను 1,863 దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో 55 కోట్ల 89 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. భూపాలపల్లి ఎక్సైజ్ యూనిట్ లో అత్యధికంగా మల్లంపల్లి గ్రామం మరియు మండలం మద్యం షాపుకు 77 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. 27.10.2025 సోమవారం రోజున మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను భూపాలపల్లి పట్టణం, మంజూరు నగర్ లోని ఇల్లందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ రాహుల్ శర్మ సమక్షంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎక్సైజ్ యూనిట్ లో మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు మరియు ఆథరైజ్డ్ రెప్రెసెంటేటివ్స్ తేదీ 27.10.2025 సోమవారం ఉదయం 9 గంటల వరకు ఇల్లందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ కు హాజరు కావాల్సిందిగా ఆయన సూచించారు. దరఖాస్తుదారులు మరియు ఆథరైజ్డ్ రెప్రెసెంటేటివ్స్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి మద్యం దుకాణానికి దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రిసీప్ట్ కమ్ ఎంట్రీ పాస్ ఒరిజినల్ ను వెంట తెచ్చు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## అర్హులైన వారికి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తామని ఆర్డిఓ హామీ

**- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.**



తొర్రూరు అక్టోబర్ 25(నిజం చెప్పుతాం)అర్హులైన వారికి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలో పంపిణీ చేస్తామని తొరూరు రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ గణేష్ హామీ ఇవ్వడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఖాళీ చేసి... డబుల్ బెడ్ రూమ్ ల స్థలంలోనే నేటి నుండి నిరసనను తెలియజేయడం జరుగుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇల లేని నిరుపేదలకు పంచాలని చేస్తున్న నిరసనకు స్పందించిన ఆర్డిఓ త్వరలో అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేస్తామని శనివారం హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఎక్కడ జరగలేదని మీరు చేస్తున్న పోరాటం సరైనదే కానీ డబుల్ బెడ్ రూమ్లను ఇండ్లలో ఆక్రమించడం సరికాదని వాటిని ఖాళీ చేసి మీ నిరసనలు తెలియజేయాలి కానీ నిబంధనలు అతిక్రమించకూడదని తెలపడంతో అమాయక ప్రజలపై కేసులు కాకూడదని జిల్లా రాష్ట్ర పార్టీ ఆలోచించి ఈ నిర్ణయానికి రావడం జరిగిందని ఎవరు ఎలాంటి భయాందోళనలకు గురికా వద్దని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోలేదని నేటి నుండి దశలవారీగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుందామని అన్నారు. త్వరలో ఇండ్లు పంచుతామని హామీ ఇవ్వడానికి వచ్చిన అధికారులు ఆర్డీవో గణేష్, తహసిల్దార్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్, డిప్యూటీ తాసిల్దార్ నరసయ్య, ఆర్ఐ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు డోనుక దర్గయ్య, మార్గ సాంబయ్య, జమ్ముల శ్రీనివాస్, నాయకులు దొమ్మటి సోమయ్య, ఎండి అమీర్, ఐద్వా నాయకురాలు మహమ్మద్ అబ్సల్ బి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు పంపన శోభ, కుర్ర వరలక్ష్మి, షమీన, శ్రీలత, భవాని, రాధా, ధర్మన్న సాయిలు రేణుక, నాగమణి, మంగళపల్లి కృష్ణ, అనిల్, అఖిల్, రేవూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 30న జరిగే విద్యాసంస్థల బంధువులు జయప్రదం చేయండి..

**- ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుస్మరణ కుమ్మరి రాజు**




జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)అక్టోబర్ 25:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని జిల్లా కేంద్రంలో 300 విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్వరం కుమ్మరి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అని వారు అన్నారు. ఏదైతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేము అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధుల పైన విద్యా రంగానికి కేటాయిస్తామని చెప్పి విద్యార్థులు మోసం చేసింది అని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున విద్యార్థులతో ర్యాలీ నిరసన కార్యక్రమం చేశారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అదేవిధంగా ఈనెల 30వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్తంగా బందును సంబంధించి డిగ్రీ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రొఫెషనల్ కళాశాలలో డిప్లమో కళాశాల యూనివర్సిటీలు బంధుని జయప్రదం చేయాలని వారు సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సకినాల వికాస్ జిల్లా కమిటీ సభ్యుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాలునాయక్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

**- భూక్య బాలు నాయక్**



మహబూబాబాద్, అక్టోబర్, 25,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)లోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో అన్నదానం చేసిన బాలునాయక్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ,ప్రొఫెషనల్ మల్టీ పర్పస్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్, మహాత్మాగాంధీ జాతీయ శాంతి అవార్డు గ్రహీత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత, మదర్ తెరిసా మెమోరియల్ శాంతి అవార్డు గ్రహిత, మహాత్మ జ్యోతిరావు పూలె నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత, నేషనల్ యూనిటీ అవార్డు గ్రహీత ప్రముఖ సామజిక వేత్త, అందరివాడు,భూక్య బాలు నాయక్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో నిరుపేదలకు అనాధలకు, దివ్యాంగులకు, యాచాకులకు వితంతువులకు వృద్ధులకు ఆహారం మరియు పండ్లు పంపిణీ చేశారు దాతలు మరియు ఆసక్తిగలవారు ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే సమాజం మనుగడ మరియు పురోగతి సాధిస్తుందన్నారు స్థానిక జిల్లా కలెక్టర్ , స్థానిక ఏం.యల్.ఏ. డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఎంపి పోరిక బలరాం నాయక్ మరియు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను అక్కున చేర్చుకోవాలని అన్నారు, వీరి శ్రేయస్సు కొరకు చోరవ చూపి ప్రభుత్వం ఒకపునరావాస కేంద్రాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి విరికి తోడ్పాటు అందించాలని కోరారు, బాలునాయక్ చారిటబుల్ ట్రస్టు సేవలు చేస్తున్న సేవలను పలువురు అభినందించారు ఈ యొక్క కార్యక్రమంలో సంస్థ చీఫ్ అడ్వైసర్ రూపురెడ్డి నవీన్ రెడ్డి, ఆర్గనైజర్ అనుముల సాయి కిరణ్, కో ఆర్డినేటర్ జి.వేణుగోపాల్, అడ్వైసర్ యస్.కే. భషిరుద్దీన్, జాయింట్ సెక్రటరీ భూక్య రాంబాబు నాయక్, ట్రెజరర్ భూక్య స్వర్ణలత వాలంటీర్, పుట్టగుంట విద్య సాగర్ , మహంకాల మోహన్ రావు, కన్నా తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య





రామగుండం అక్టోబర్ 25, (నిజం న్యూస్) గంధం రాంకీ తండ్రి రమేష్,29 సంవత్సరాలు,కులం మాల,మార్కండేయ కాలనీ గోదావరిఖని నివాసి.గత రెండున్నర సంవత్సరాలుగా..అతని భార్యతో గల కుటుంబ కలహాలను మనసులో పెట్టుకొని,గత రెండున్నర సంవత్సరాల నుంచి తన భార్య కాపురానికి రావటం లేదు అని మనస్థాపం చెంది,తేదీ:20.10.2025 రోజున రాత్రి అందాదా10 గంటల సమయంలో..గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకొన గా,అదే రోజు రాత్రి కరీంనగర్ లో గల కెల్విన్,ఆసుపత్రి నందు చికిత్స అందించగా,పరిస్థితి విషమించడంతో..నిన్న అనగా..శుక్రవారం సాయంత్రం,హైదరాబాద్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తరలిస్తూ ఉండగా..ప్రజ్ఞాపూర్ దగ్గరకు వెళ్లేసరికి,మార్గ మధ్యలో మృతుడు చనిపోవడం జరిగినది. వెంటనే..ఆ మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మార్చురీ గదిలో.. ఉంచినారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు,గోదావరిఖని 1 టౌన్ ఎస్సై పి.రాజయ్య కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంభించారు.

## మండలంలో వైభవంగా నాగుల చవితి వేడుకలు



బయ్యారం:అక్టోబర్.25.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ దేవాలయంలో కార్తీక మాస నాగుల చవితి సందర్భంగా జంట నాగేంద్ర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కృపతో నాగుల చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులు జంట నాగులకు పంచామృత అభిషేకలు, ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనచార్యులుఆలయం తరఫున శాస్త్రోక్తంగా పూజలు చేసి,దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గాదె కృష్ణ రెడ్డి, సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరరావు, వైఎస్ రెడ్డి,పుట్టకుంట సత్తి బాబు,తిరుపతి రావు, దూదిపాళ్ళ రాజేష్, పూసులూరి మాధవరావు, గరెపల్లి శ్రీనివాస్,లింగయ్య,మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణంలో విద్యుత్ సరఫరాలో.. అంతరాయం



రామగుండం అక్టోబర్ 25,( నిజం న్యూస్) తేదీ:26.10.2025 (ఆదివారం)రోజున,పెద్దపల్లి పట్టణంలో గల జండా రోడ్ లో మున్సిపల్ కొత్త డ్రైనేజీ మరియు రోడ్డు వెడల్పులో బాగంగా..విద్యుత్ పోల్స్ మరమత్తుల కరణంగా సుభాష్ నగర్,గ్యాస్ ఆఫీస్ ఏరియా,పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏరియా,కమాన్ బస్ స్టాప్,లొ సమయము ఉదయం 09:00 నుండి, సాయంత్రం12:00 వరకు విద్యుత్ సరఫరాలో..అంతరాయం కలుగుతుంది. వినియోగదారులు గమనించగలరు. విద్యుత్ శాఖ సి.హెచ్ శ్రీనివాస్ అదనపు సహాయ ఇంజనీర్/ఆపరేషన్/పెద్దపల్లి పట్టణం.

# పెళ్లిచేసుకుంటానని నమ్మించి నయ వంచన

**- యువతిని మోసం చేసిన యువకునిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసిన మహబూబాబాద్ టౌన్ పోలీసులు.**




మహబూబాబాద్, అక్టోబర్, 25, క్రైమ్ రిపోర్టర్ (నిజం న్యూస్ )టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లకావత్ ఆనంద్ తండ్రి, హరిసింగ్, వయసు:26 సం,,లు, వృతి: సాఫ్ట్వేర్ జాబ్, దర్గా తండ, ప్రస్తుత నివాసం మహబూబాబాద్ టౌన్ అనే యువకుడు 22 సం,,ల యువతిని గత ఐదు సంవత్సరాలుగా ప్రేమిస్తూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినాడని, ఇప్పుడు పెళ్లి చేసుకోమని అడిగితే పెళ్లికి నిరాకరిస్తూ మోసంచేశాడని ఆ యువతి ఇచ్చిన పిర్యాదు మేరకు నిందుతునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచరు.

# గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం






రామగుండం అక్టోబర్ 25, (నిజం న్యూస్) పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా..శనివారం రోజున,పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా..పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి,పౌరులు పొందాల్సిన సేవలు,డయల్ 100, షీ టీం,సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాల గురించి, రిసెప్షన్,స్టేషన్ రైటర్, వి హెచ్ ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్,ఆన్ లైన్ ఎఫ్ఐఆర్,పార్టు మ్యాప్,ఆయుధాలు భద్రపరచు రూమ్,సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్,మైనర్ డ్రైవింగ్ చేయవద్దని,మోటర్ వాహనాల చట్టాల గురించి,వివిధ రకాల బందోబస్తు గురించి,సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాలపై విద్యార్థులకు సమాచారం అందిస్తూ, నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరస్తులను ఫింగర్ ప్రింట్ విధానం ద్వారా,గుర్తుపట్టే టెక్నాలజీ,ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు.ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని,ఏదైనా సమస్య ఉంటే నేరుగా, పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలనీ, ఏదైనా సమస్యతో..వచ్చే బాధితులకు కార్పొరేట్ స్థాయిలో భరోసా,నమ్మకం కలిగే విధంగా పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి బాధితుల సమస్య తెలుసుకొని వారు చెప్పిన సమస్యను తెలుసుకొని,వారిని పై అధికారులను కలిపించడం త్వరితగతికన సమస్య పరిష్కారానికి చట్ట పరిధిలో చూడడం జరుగుతుంది అని,అదేవిదంగా ఈ కార్యక్రమం వచ్చిన విద్యార్థినీ,విద్యార్థులు ఇంటికి వెళ్లగా తమ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు,బంధువులకి, చుట్టుపక్కల వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు ఎప్పుడు ప్రజల రక్షణ కోసమే ఉన్నారని వారికీ తెలియచేయండి అని సూచించారు.చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాలను మారుస్తుందని విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని తెలియజేశారు.

# సింగపూర్‌లో తెలుగోడి ప్రతిభ చాటుతున్న కందికొండ రవికిరణ్‌కు నర్సంపేటలో ఘన సన్మానం

**- స్విస్ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్న రవికిరణ్**



నర్సంపేట, అక్టోబర్ 25 (నిజం న్యూస్):సింగపూర్‌లోని స్విస్ బ్యాంక్‌లో ప్రతిష్ఠాత్మకమైన పదవిలో ఉద్యోగం చేస్తూ అంతర్జాతీయ వేదికపై తెలుగోడి ప్రతిభను చాటుతున్న కందికొండ రవికిరణ్ ఇటీవల స్వదేశానికి వచ్చి తిరిగి ఉద్యోగ రిత్య సింగపూర్‌కి వెళ్లడానికి సిద్ధమవుతుండగా, నర్సంపేటలో ఆయనకు బంధువులు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా బంధువులు పాలడుగుల రవి, కందికొండ శ్రీకాంత్, లింగాల ప్రవీణ్, నాంపెల్లి ప్రవీణ్, సముద్రాల రాజు, శ్రీనివాస్, నాంపెల్లి రాజు, వేములపల్లి లింగమూర్తి తదితరులు రవికిరణ్‌ను శాలువాతో సత్కరించి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ం "సింగపూర్ వంటి అంతర్జాతీయ వేదికపై స్విస్ బ్యాంక్‌లో ఉద్యోగం చేయడం చాలా గర్వకారణం. రవికిరణ్ కృషి, ప్రతిభ, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకున్నారు. ఇలాంటి యువత మన రాష్ట్రం, మన ప్రాంతానికి ఆదర్శంగా నిలుస్తున్నారు" అని అభిప్రాయపడ్డారు.సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న బంధువులు రవికిరణ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశానికి, రాష్ట్రానికి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.ఇక రవికిరణ్ మాట్లాడుతూ %-% "తల్లిదండ్రులు, బంధువులు ఇచ్చిన ప్రోత్సాహమే నాకు బలమైంది. ఎక్కడ ఉన్నా మన తెలుగు ప్రజల ప్రతిభను ప్రపంచానికి చూపించడం నా గర్వకారణం" అని భావోద్వేగంగా తెలిపారు.ఈ కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో సాగగా, కుటుంబ సభ్యులు ఒకరినొకరు అభినందించుకున్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం స్మారక చిత్రాలు దిగారు

# రవాణా వ్యవస్థ బాగుంటేనే వేగంగా అభివృద్ధి చెందుతుంది

**- తొలివిడతలో 20 రోడ్లను మంజూరు: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల అక్టోబర్ 25, (నిజం చెపుతాం) రవాణా వ్యవస్థ బాగుంటేనే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యామ్ రోడ్ల అభివృద్ధిలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో తొలి విడతగా 20 రోడ్లపనులను ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. ఈ రోడ్లను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. హ్యామ్ రోడ్ల పనులను చేపట్టడానికి తొలివిడతగా సర్కిల్ కు రూ.421 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ రోడ్లు పంచాయితీరాజ్ శాఖ ద్వారా మంజూరు కాగా ఆర్ అండ్ బీ నుంచి మరిన్ని రోడ్లు మంజూరుకానున్నాయని వివరించారు. అద్భుతంగా నిర్మించుకుందాం..హ్యామ్ తొలి విడతలో భాగంగా ప్రస్తుతం నవాబుపేట మండలంలో 3, బాలానగర్ మండలంలో 4, రాజాపూర్ మండలంలో 4, జడ్చర్ల మండలంలో 4, మిడ్జిల్ మండలంలో 3, ఊర్కొండ మండలంలో 2 రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. నవాబుపేట మండలం నుంచి లింగంపల్లి మీదుగా బాలానగర్ వ, రుద్రారం నుంచి కూచూరు మీదుగా మల్ రెడ్డిపల్లికి రోడ్డు, నవాబుపేట నుంచి పోమాల్ మీదుగా కేశవరావుపల్లి కి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. బాలానగర్ మండలంలో ఆర్ అండ్ బి రోడ్ నుంచి నేలబండతాండా, హేమాజీపూర్ మీదుగా బిల్డింగ్ తాండ వరకూ వెళ్లే రోడ్డు, జడ్పీ రోడ్ నుంచి బోడజంగంపేట్ మీదుగా అగ్రహారం పొట్లపల్లికి వెళ్లే రోడ్డు, బాలానగర్ నుంచి నందారం మీదుగా మోతీఘనపూర్ వెళ్లే రోడ్డు, బూర్గుల నుంచి లింగారం వెళ్లే 8 రోడ్లు ఈ పథకంలో ఎంపిక అయ్యాయన్నారు.సింగందొడ్డి మీదుగా తొమ్మిదిరేకుల జడ్పీ రోడ్ వరకూ వెళ్లే రోడ్డు, వాడ్యాల నుంచి వేముల మీదుగా వెల్జాల్ కు వెళ్లే రోడ్డు, వేముల నుంచి మసిగుండ్లపల్లి మీదుగా చెన్నంపల్లి వరకూ వెళ్లే రోడ్లు మంజూరు అయ్యాయని చెప్పారు. అదేవిధంగా ఊర్కొండ మండలంలో ముచ్చర్లపల్లి నుంచి రామిరెడ్డిపల్లి, బొమ్మరాసిపల్లి, జగబోయిన్ పల్లి మీదుగా వెల్జాల వరకూ వెళ్లే రోడ్డు, మాదారం నుంచి గుడిగానిపల్లి మీదుగా మల్లాపూర్ క్రాస్ రోడ్డు వరకూ వెళ్లే రోడ్లు కూడా హ్యామ్ పథకంలో ఎంపికయ్యాయని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. హ్యామ్ రోడ్లలో రెండో విడతలోనూ, ఆర్ అండ్ బీ శాఖ ద్వారా చేపట్టే హ్యామ్ రోడ్లలోనూ నియోజకవర్గానికి మరిన్ని రోడ్ల నిర్మాణాలు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి వేగంగా ముందుకు తీసుకుపోతున్నామని వివరించారు

# ప్రతీ మహిళా సైబర్ వారియరే

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**



మహబూబాబాద్, అక్టోబర్, 25, క్రైమ్ రిపోర్టర్(నిజం న్యూస్)

శనివారం పునీత అన్నమ్మ సత్యోపదేశ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఫాతిమా స్కూల్లో ఏర్పాటు చేసిన వన్ డే వర్క్ షాప్ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలు తమ స్వశక్తితో ఎదగడానికి ఇలాంటి ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు, మరియు ముఖ్యంగా సైబర్ నేరాలపట్ల కూడా మహిళలు, గృహిణులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దని, ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ ఐ టి. ప్రశాంత్ బాబు,సి ఎస్ ఏ సంస్థ సెక్రటరీ మమత, ప్రోగ్రాం ఆఫీసర్ వంశీ, ఫాతిమా స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ఆరోగ్య మేరీ మరియు ఏరియా కో-ఆర్డినేటర్లు మేరీ, సరితలు పాల్గొన్నారు.

# నవంబర్ 3న ఏటూరునాగారం ఐటిడిఎ ముట్టడి జయప్రదం చెయ్యండి



బయ్యారం:అక్టోబర్.25.(నిజం చెపుతాం)తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జాక్) ఆధ్వర్యంలో కొత్తపేటలోని కొమరంభీం విగ్రహం వద్ద నవంబర్ 3న ఛలో ఏటూరు నాగారం ఐటిడిఎ ముట్టడి కరపత్రాన్ని తెలంగాణ ఆదివాసీ ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం పరిపాలనలోని ఎస్టి లుగా ఉన్నామని చెప్తున్నా వారు 1971 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ ఎస్టీలుగా కనబడలేదనీ,మీరు ఎక్కడ నుండి వచ్చారో బీరాలు పలికే లంబాడీ నాయకులు చెప్పాలన్నారు.1976 సంవత్సరం తరువాత ఎస్టీ రిజర్వేషన్ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు 75 శాతం, డీఎస్పీలు,సిఐలు, కానిస్టేబుల్ గా 80 శాతం ఉద్యోగాలు పొందినారు సియంఎస్టి పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన దగ్గర నుండి సుమారుగా 80 శాతం వరకు మీరే లబ్ధి పొందారు.ఇలా చెప్పుకుంటూ పోతే గురుకులం అడ్మిషన్స్ ఎంబిబిఎస్ అడ్మిషన్స్,ఐఐటి, ఎన్.ఐ.టి,ఐఐఐటి, లలో ఎస్టి రిజర్వేషన్ పేరుతో దొడ్డి దారిలో వచ్చిన మీరే పొందుతున్నారు.ఆర్టికల్ 275 ప్రకారం నిధులు మంజూరితో ఏర్పడినటువంటి ఈఎమ్ఆర్ఎస్ స్కూళ్లలో అడ్మిషన్ పొంది ఆదివాసిని అంతం చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. లంబాడీలను నెత్తిన పెట్టుకుంటున్న ప్రభుత్వ పాలకులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందనీ 1976 సంవత్సరంలో పనిచేసిన ఐఏఎస్ అధికారులు సామాజిక స్పృహతో న్యాయంగా నీతిగా వ్యవహరించి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ వర్తించదని చెప్తే ఇప్పుడున్న అధికారులు లంబాడీలకు రిజర్వేషన్, లంబాడీలకు జనాభా ప్రాతిపదిక పథకాలు అమలు చేస్తాం అని చెప్పేసి ఆదివాసుల్ని అడవులకే పరిమితం చేయడమే కాకుండా వారి మనుగడ లేకుండా చేస్తున్నారు.ఇది లంబాడీలతో ఉద్యమం కాదు ప్రభుత్వ యంత్రాంగంతో ఉద్యమం ప్రభుత్వ అధికారులతో ఉద్యమం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఈ ఉద్యమం మరో కొమరం భీమ్ చేసిన ఉద్యమం లాగా ముందుకు సాగుదాం,మనం సాధించుకుందాం.ఇది నాకు అవసరం లేదులే అని అనుకుంటే మీ పిల్లల భవిష్యత్తు అందకారంగా మారుతుంది.ఆదివాసీ నిరుద్యోగ యువత ఇది మీ భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ ధోరణి నుండి విముక్తి కోసం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనది అని ఈ సందర్భంగా పిలుపునిచారు.ఈ కార్యక్రమంలో జాక్ గౌరవ సలహాదారులు రమణాల లక్ష్మయ్య,బయ్యారం మండల జాక్ చైర్మన్ వర్స ప్రకాష్,వైస్ చైర్మన్ అలెం కృష్ణ,కమిటీ సభ్యులు చీమల శివకుమార్,ఇర్ప రాజేష్, కోటెం పుల్లయ్య,వట్టం శ్రీను,ఇర్ప రామారావు,తాటి లక్ష్మీనారాయణ,పుల్సం రమేష్,చింత భార్గవ్,చాట్ల లక్ష్మీపతి,తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండల పార్టీ,యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



చింతకాని అక్టోబర్ 25 నిజం చెపుతాం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు 55వ పుట్టినరోజు సందర్భంగా చింతకాని మండల పార్టీ, యువజన విభాగం ఆధ్వర్యంలో నాగులవంచ గ్రామంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా యువకులు అధిక సంఖ్యలో పాల్గొని 55 మంది రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ యం పి పి గురిజాల హనుమంతరావు, రైతు నాయకులు మంకెన రమేష్, గడ్డం శ్రీను,కొండలు,కొల్లి బాబు, ఛాట్ల సురేష్, చాట్ల భగవాన్, యువజన విభాగం నాయకులు కొపూరి నవీన్, అయ్యోరీ సాయి,మీరా సాహెబ్, పర్శగని ఏడుకొండలు,నాదెండ్ల వెంకటేష్, శీలం నాగేశ్వరావు తదితర చింతకాని మండల బి ఆర్ యస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం

**- టి.ఆర్.వి.ఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య.**




తొర్రూర్ అక్టోబర్ 25(నిజం చెప్పుతాం)రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు.తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (టి ఆర్ వి ఎస్) ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక గెస్ట్ హౌస్ లో కేక్ కటింగ్ ఏర్పాటునూ టిఆర్విఎస్ పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మండల నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం సారయ్య మాట్లాడుతూ, టి ఆర్ వి ఎస్ అనేది రజకుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి రజకుల హక్కుల సాధనలో ముందుండి పోరాడుతుందని, రాష్ట్రంలో నలుమూలలో రజకులపై జరిగే దాడులు, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలైన సమస్యలను నివారించడంలో ముందుండి పోరాడే సంఘం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రజక వృత్తిదారుల సంఘమే అని అన్నారు.అంతేకాకుండా 50 ఏళ్లు పైబడిన రజక వృత్తిదారులకు పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని, రజక వృత్తిదారుల యొక్క ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని మరియు రజకులకు ప్రత్యేక రక్షణ హక్కు చట్టాన్ని తీసుకురావడం మొదలైన సమస్యలపై తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండలం కార్యదర్శి పొడకండి శేఖర్, పట్టణ కార్యదర్శి చింతల రాజు, నాయకులు మచ్చ యాకయ్య, లొంక శ్రీకాంత్, మడిపెద్ది కార్తీక్, సట్ల చంటి, పైండ్ల వినయ్, పైండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విమర్శకులకు సెంచరీతో సమాధానం చెప్పిన రోహిత్ శర్మ...

కెప్టెన్సీ పోయింది... ఇక రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నాడంటూ వస్తున్న విమర్శలకు టీమిండియా మాజీ సారథి రోహిత్ శర్మ తన బ్యాట్‌తో గట్టి సమాధానం చెప్పాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో, చివరి వన్డేలో అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. శతకం పూర్తి చేశాక హెల్మెట్ కూడా తీయకుండా, కేవలం బ్యాట్ పైకెత్తి సింపుల్ గా అభివాదం చేశాడు. రోహిత్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో టీమిండియా ఈ మ్యాచ్‌లో గెలుపు ముంగిట నిలిచింది.సిడ్నీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో 237 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, తాజా సమాచారం అందేసరికి 33 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 200 పరుగులు చేసింది. . రోహిత్ శర్మ 105 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లతో 100 పరుగులు చేయగా, విరాట్ కోహ్లీ 68 బంతుల్లో 59 పరుగులతో క్రీజులో ఉన్నారు.

# ప్రతీ మహిళా సైబర్ వారియరే





**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, అక్టోబర్, 25, క్రైమ్ రిపోర్టర్(నిజం న్యూస్)శనివారం పునీత అన్నమ్మ సత్యోపదేశ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఫాతిమా స్కూల్లో ఏర్పాటు చేసిన వన్ డే వర్క్ షాప్ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలు తమ స్వశక్తితో ఎదగడానికి ఇలాంటి ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు, మరియు ముఖ్యంగా సైబర్ నేరాలపట్ల కూడా మహిళలు, గృహిణులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దని, ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ ఐ టి. ప్రశాంత్ బాబు,సి ఎస్ ఏ సంస్థ సెక్రటరీ మమత, ప్రోగ్రాం ఆఫీసర్ వంశీ, ఫాతిమా స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ఆరోగ్య మేరీ మరియు ఏరియా కో-ఆర్డినేటర్లు మేరీ, సరితలు పాల్గొన్నారు.

# సి.జెబిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా

**- చలోహైదరాబాద్ ఆత్మ గౌరవ మహా ప్రదర్శన ను విజయవంతం చేయండి**

**మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి ఎంఎస్పి చిన్న సుబ్బారావు మాదిగ**



తొర్రూరు టౌన్ అక్టోబర్ 25(నిజం చెప్పుతాం) ఈరోజు తొర్రూరు పట్టణ కేంద్రంలో స్థానిక విశ్రాంతిభవనంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వీహెచ్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఎంఎస్పీ తొర్రూర్ మండల ఇంచార్జ్ మంద యాకమల్లు మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నేటికీ కుల వివక్షత కొనసాగుతుందనడానికి ప్రధాన సంఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజే బిఆర్ గావాయిపై జరిగిన దాడినే ప్రధానంగా చూడాల్సిన అవసరం ఉంది, ఈరోజు దేశంలో ఉండబడిన దళితులకు రక్షణ లేకుండా పోయిందడానికి సిజేపై జరిగిన దాడే ప్రధాన అవసరంగా మనం చూడాల్సిన బాధ్యత ఉంది పౌరులు సమాజం మేధావి వర్గం మొత్తం కూడా ముక్తకంతం తోటి సీజేపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాం, అందులో భాగంగానే గౌరవ శ్రీ పద్మశ్రీ అవార్డుగ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ ఒకటో తారీఖున దళితుల ఆత్మగౌర ర్యాలీని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి శ్రేణులు అందరూ జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లాలో ఉండబడిన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ పాత కమిటీలు అన్నిటిని రద్దు చేస్తూ ప్రస్తుతం అన్ని మండలాలకు నూతన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ మండల వేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి మాదిగ మహబూబాద్ జిల్లా విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న వి హెచ్ పి ఎస్ మండల నాయకులు ధర మార్పు విష్ణు ఎమ్మార్పీఎస్ఎంఎస్ఎఫ్ నాయకులు గిద్ద గండు సాయికుమార్ రమేష్ వినయ్ అరుణ్ కుమార్ విటల్ అజయ్ కుమార్ రవి మహేందర్ కొమురయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురం గ్రామపంచాయతీ అభివృద్ధి

**- ఇందిరమ్మ ఇండ్ల విషయాలపై విచారణ.**




గార్ల, అక్టోబర్ 25, నిజం న్యూస్:- గార్ల మండలం పెద్దకిస్తాపురం పంచాయతీలోని వివిధ వర్గాలకు చెందిన రాజకీయ ప్రముఖులు కార్యకర్తలు గ్రామస్తులు కొంతమంది పంచాయతీ కార్యదర్శి గ్రామ అభివృద్ధి విషయంలో కుంటు పడటం, కొంతమంది రాజకీయ నాయకుల మాటలు విని, అశ్రద్ధగా విధులు నిర్వహించడం భాగంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై, గ్రామ కార్యదర్శి బి. క్రాంతి పై అనేక సార్లు ఫిర్యాదు చేసినందుకు, గాను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గార్ల మంచి ఏంపిడివో, మంగమ్మ, పై అధికారులైన డిపిఓ, మహబూబాబాద్ ఆదేశాల మేరకు విచారణ నిర్వహించడం జరిగింది. అనేకమంది గ్రామస్తులు గ్రామపంచాయతీ విషయాల అభివృద్ధి విషయంలో ఫిర్యాదులు చేయడం జరిగినది. అట్టి రిపోర్టును పంచాయతీ డీపీఓ తదితరుల అధికారులు వెంటనే, కార్యదర్శి పై తగిన చర్యలు చూసుకుంటూ చద కిష్టాపురం అభివృద్ధికి సహకరించాలని గ్రామపుర ప్రముఖులు, సోషల్ వర్కర్, దాత, గంగావత్ రాంసింగ్ నాయక్, విజ్ఞప్తి చేశారు. రాంసింగ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం లో నేతగాని మరియమ్మ, జక్కుల బుజ్జమ్మ, మంద శివకుమారి, గంగావత్ అరుణ,గంపల కమలమ్మ, గంపల మీన, భూక్యా ఉష,ఆలకుంట వెంకటమ్మ తదితరులు, పాల్గొన్నారు.

# రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**- ఎమ్మెల్యే నల్లమిల్లి**



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 25..నిజం చెపుతాం న్యూస్..గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తడిచిన వరి పొలాలను బిక్కవోలులో శనివారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పంట నష్టంపై నివేదికను సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే నల్లమిల్లి ఆదేశాలు జారీ చేసారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ...గత మూడు,నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా అనపర్తి నియోజకవర్గం పరిధిలో పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.బిక్కవోలు మండలంలో ఇరవై రోజుల్లో పంట చేతికి వచ్చే పరిస్థితి ఉంటే పెదపూడి మండలంలో కేవలం పది రోజుల్లోనే పంట చేతికొచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ అకాల వర్షాల వల్ల పంట పొలాలు నేలకొరగడం జరిగిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.బిక్కవోలు మండలం పరిధిలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ స్పందించి సర్వే చేసారని పేర్కొన్నారు. మండలంలో 3,690 ఎకరాలు నష్టం జరిగినట్లుగా వారు గుర్తించినట్లు తెలిపారు.మొత్తంగా 15 వేల ఎకరాలు పంట పొలాలు ఉంటే ఇప్పటికి 3,690 ఎకరాలకి పంట నష్టం వచ్చినట్లుగా ప్రాథమిక అంచనా ఉందన్నారు. అయితే రైతుల మాట ప్రకారం ఈ నష్టం ఇంకా ఎక్కువ నష్ట శాతం ఉండొచ్చని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. క్షేత్ర స్థాయిలో ఈ విషయాన్ని పూర్తిగా అధ్యయనం చేసి రైతులకు తగిన న్యాయం చేస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి హామీ ఇచ్చారు. కూటమి రైతు పక్షపాతి ప్రభుత్వం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే రెండు,మూడు రోజుల్లో రాష్ట్రానికి పెను తుఫాన్ పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విపత్తు సంభవిస్తే కూటమి ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని చెప్పడానికి కొమరిపాలెం బాణాసంచా ప్రమాద ఘటన ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రైతులకు న్యాయం చేయటానికి సీఎం చంద్రబాబు ఎప్పుడు ముందు వరుసలో ఉంటారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మేడిపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం బయో టాయిలెట్స్ నిర్మాణం..

**- సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల నుండి.. 26 లక్షల రూపాయలతో**



రామగుండం అక్టోబర్ 25, (నిజం న్యూస్)రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం సింగరేణి సి ఎస్ ఆర్ నిధులనుండి బయో టైలెట్స్ ను నిర్మాణం చేయడం జరిగిందని,ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ తెలిపారు అనంతరం డివిజన్ అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ...శనివారం రోజున సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ రైతు వేదిక పక్కన నిర్మాణం చేసిన,బయో టైలెట్స్ ను పరిశీలించారని,బయో టాయిలెట్స్ పనులను పరిశీలించి,చాలా బాగా నిర్మాణం చేశారని అధికారులను,కాంట్రాక్టర్ ను అభినందించారని టాయిలెట్స్ కు కరెంటు సౌకర్యంతో పాటు,24 గంటల నీళ్ల సౌకర్యం కూడా కల్పించాలని, అధికారులకు సూచించారని మల్లేష్ తెలిపారు.రైతు వేదిక పక్కనే ఉన్న కమ్యూనిటీ హాల్ ను కూడా జీఎం లలిత కుమార్ పరిశీలించడం జరిగిందని,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 11 నెలల క్రితం 26 లక్షలతో..సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల నుండి డివిజన్ ప్రజల కొరకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయగా,దానికి వంటగది మరియు డైనింగ్ హాల్ లేకపోవడంతో మా డివిజన్ ప్రజలు ఏదైనా శుభకార్యాలు జరుపుకోవడం కష్టమవుతుందని జి.ఎంకి తెలుపగానే వెంటనే స్పందించిన జీఎం లలిత్ కుమార్ కమ్యూనిటీ హాల్ కు ప్రక్కన,కిచెన్ తో పాటు, డైనింగ్ హాల్ నిర్మాణం చేసి వీలైనంత తొందరలో కమ్యూనిటీ హాల్ పనులను పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,మడిపల్లి మల్లేష్ తెలిపారు.డివిజన్ ప్రజల కొరకు కమ్యూనిటీ హాల్ మరియు బయో టాయిలెట్స్ నిర్మాణంకు కృషి చేసిన,రామగుండం ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత రాజ్ ఠాకూర్ కి మరియు ఆర్జీవన్ జీఎం లలిత కుమార్ కి ఒకటో డివిజన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని,డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో..ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్ రమేష్, సివిల్ డిపార్ట్మెంట్ డీజీఎం వరప్రసాద్,ఎస్టేట్ ఆఫీసర్ కే సాంబశివరావు,ఏరియా సర్వే ఆఫీసర్ జీఎన్ రాజు,ఏరియా ఇన్వర్మెంట్ ఆఫీసర్ వేణు కుమార్,ఎంటిసిపి మేనేజర్ మల్లికార్జున్ యాదవ్,డివిజన్ సోషల్ మీడియా నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్ తో పాటు,మేడిపల్లి గ్రామస్తులు మద్ది చంద్రయ్య గౌడ్,రవికంటి నాగరాజు,సింగం సతీష్ గౌడ్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి






**-వైసీపీ ప్రభుత్వంలో రైతుకు భరోసా ఉండేది - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి**

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 25తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం,వైసీపీ ప్రభుత్వంలో రైతుకు సంపూర్ణ భరోసా ఉండేది, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రైతులకు ఆ భరోసా కరువైందన్నారు.శనివారం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారాని,మరోవైపు ప్రభుత్వం తుఫాను హెచ్చరికలు జారీ చేసింది. ఈ పరిస్థితుల్లో రైతాంగం మరింత కష్టాల్లో పడే ప్రమాదం ఉందన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని,ఇన్పుట్ సబ్సిడీలు, ఉచిత క్రాప్ ఇన్సూరెన్స్,ఆర్బీకేల ద్వారా రైతులకు అండగా నిలిచారాని,అదే విధంగా ప్రస్తుతం కూడా ఈ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం గుర్తించి,తగిన సాయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ సుజాత వీర్రాఘవరెడ్డి (ఎంపీటీసీ),నల్లమిల్లి వెంకట రెడ్డి (బుల్లి రాజు గారి వెంకటరెడ్డి),అంబటి సుబ్బారెడ్డి, కర్రి సీతా రామరెడ్డి, కర్రి అచ్చిరెడ్డి (4 వార్డ్ నెంబర్),కర్రి దుర్గారెడ్డి, డోకుబుర్ర సత్యానందంబృందం, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం

**- టి.ఆర్.వి.ఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య.**



తొర్రూర్ అక్టోబర్ 25(నిజం చెప్పుతాం) రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు.తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (టి ఆర్ వి ఎస్) ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక గెస్ట్ హౌస్ లో కేక్ కటింగ్ ఏర్పాటునూ టిఆర్వీఎస్ పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మండల నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం సారయ్య మాట్లాడుతూ, టి ఆర్ వి ఎస్ అనేది రజకుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి రజకుల హక్కుల సాధనలో ముందుండి పోరాడుతుందని, రాష్ట్రంలో నలుమూలలో రజకులపై జరిగే దాడులు, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలైన సమస్యలను నివారించడంలో ముందుండి పోరాడే సంఘం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రజక వృత్తిదారుల సంఘమే అని అన్నారు.అంతేకాకుండా 50 ఏళ్లు పైబడిన రజక వృత్తిదారులకు పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని, రజక వృత్తిదారుల యొక్క ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని మరియు రజకులకు ప్రత్యేక రక్షణ హక్కు చట్టాన్ని తీసుకురావడం మొదలైన సమస్యలపై తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండలం కార్యదర్శి పొడకండి శేఖర్, పట్టణ కార్యదర్శి చింతల రాజు, నాయకులు మచ్చ యాకయ్య, లొంక శ్రీకాంత్, మడిపెద్ది కార్తీక్, సట్ల చంటి, పైండ్ల వినయ్, పైండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నాగుల చవితి వేడుకలు..

కాకినాడ జిల్లా, కాకినాడ సిటీ, అక్టోబర్ 25 (నిజం ప్రతినిధి):కొన్ని దశాబ్దాలుగా శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన , మాజీ కార్పొరేటర్ ఒమ్మి బాలాజీ, బ్రహ్మశ్రీ పు ల్లేటికుర్తి. సుబ్రహ్మణ్య శి వాచార్య పేర్కొన్నారు. వాయిస్ ఓవర్. నాగల చవితి సందర్భంగా కూటమి ప్రభుత్వం, నగర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ కార్పొరేటర్ ఒమ్మి బాలాజీ, బ్రహ్మశ్రీ. పు ల్లేటికుర్తి. సుబ్రహ్మణ్య శి వాచార్య పేర్కొన్నారు. కాకినాడ వెంకటేశ్వర నగర్ రైల్వే న్యూ పోర్ట్ ఎదురుగా గల శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగల చవితి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్తీక మాసంలో స్వామివారికి సామూహిక సోమవార పూజలు, దీక్ష అభిషేకం, సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ ట్రస్ట్ వంకాయల సోమేష్, నీలిమ దంపతులు, వాకచర్ల మల్లేశ్వరరావు దంపతులు, సూర్యనారాయణ మూర్తి, గాదె శివరామకృష్ణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు .



# సెక్యూరిటీ గార్డ్స్ కి 138 జి. ఓ ప్రకారం జీతాలు మంజూరు చేయాలి.







### -కాకినాడ జి జి హెచ్ సెక్యూరిటీ గార్డ్స్ నూతన కమిటీ ఎన్నిక

కాకినాడ, అక్టోబర్ 25(నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మరియు సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ 8వ. మహాసభ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి %శ్రీశీ% మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు కె.వి రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ తాటిపాక మధు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి స్వామి బాబు, కాకినాడ బ్రాంచ్ అధ్యక్షులు కే మోహన్ రావు లు హాజరయ్యారు. ఈ మహా మహాసభ లో వారు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ గాడ్స్ సర్వీసెస్ కాంట్రాక్టర్ 138 జీవో ప్రకారంగా సెక్యూరిటీ గార్డ్స్ కు జీతాలు మంజూరు చేయాలని, జీవో ప్రకారంగా 16,800 మంజూరు చేయాలని వారన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. యూనియన్ గౌర అధ్యక్షులుగా తోకల ప్రసాద్, అధ్యక్షులు:కె.వి.రామయ్య, వైస్ ప్రెసిడెంట్:ఎం.రాజేంద్ర రావు (జాన్ బాబు) ఉపాధ్యక్షులు: పితాని రమణమ్మ,కోనాడ శ్రీవల్లి,షేక్ మీరాభి ప్రధాన కార్యదర్శి: నేకూరిఅనిల్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి: నాయుడు అప్పారావు, కార్యదర్శిలు: కేసనకుర్తి వెంకటేష్,ఆవల లోవ కుమారి, కోశాధికారి: దేగల మధు. 23 మందిని సమితిని ఎన్నుకోవడం జరిగింది.

# శ్రీ నాగేంద్ర స్వామి వారి దేవాలయంలో నాగుల చవితి ఘనంగా నిర్వహించారు.






కాకినాడ జిల్లా, కాకినాడ సిటీ, అక్టోబర్ 25 (నిజం ప్రతినిధి): కాకినాడ సినిమా రోడ్డు సంత చెరువు వద్ద గల శ్రీ నాగేంద్ర స్వామి వారి దేవస్థానంలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ చైర్మన్ ధూళిపూడి దొరయ్యనాయుడు పేర్కొన్నారు. 20సంవత్సరాలుగా కాకినాడ సినిమా రోడ్డు సంత చెరువు వద్ద గల శ్రీ నాగేంద్ర స్వామి వారి దేవస్థానంలో నాగుల చవితి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ ధూళిపూడి దొరయ్యనాయుడు పేర్కొన్నారు. శనివారం దేవస్థానంలో నాగుల చవితి సందర్భంగా భక్తులు పుట్ట లో పాలు పోసి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు చేయడం జరిగిందన్నారు . 26వ తేదీన వివిధ రకాల ద్రవ్యాలు పళ్ళు రసాలతో స్వామి వారికి అభిషేకలు చేస్తామన్నారు. సోమవారం స్వామివారికి క్షీరాభిషేకం చేయడం జరుగుతుందన్నారు. మంగళవారం స్వామివారికి పంచామృత అభిషేకం, 29 వ తేదీన భారీ అన్నదానం చేపడతామన్నారు. ఐదు రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 21వ యూనిట్ చైర్మన్ గా విద్యానిధి నాయుడు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 25..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణకి వడివడిగా అడుగులు పడుతున్నాయి.ఈ ప్రక్రియలో భాగంగా జి. వి. రావు శనివారం విద్యానిధి విద్యాసంస్థల అధినేత ఎ. బి. నాయుడుని అమలాపురంలో వ ం రా ్య ద ్ వ ్రా ్వ క ్ ం గా కలిసారు.మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి సంబందించిన ప్రతిపాదనను నాయుడుకు, రావు తెలియజేసారు.హ్యూమానిటీ క్లబ్ యూనిట్స్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు..రావు ప్రతిపాదనను నాయుడు ఆసక్తిగా ఆలకించారు.అనంతరం నాయుడు సానుకూలంగా స్పందించి తాను రెండు యూనిట్ల భాధ్యత తీసుకోవటానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు జి. వి. రావు పేర్కొన్నారు.అలాగే నాయుడు ఆధ్వర్యంలో 60మంది సభ్యులు కూడా సభ్యత్వం తీసుకొనడానికి సుముఖత చూపారని రావు తెలిపారు..ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. "ఆకలి లేని సమాజం" అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ స్వాగతించి మద్దతుగా నిలుస్తారని జివి రావు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె జయప్రదానికై బైక్ ర్యాలీ






కాకినాడ,అక్టోబర్,25(నిజం ప్రతినిధి): ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 3 వ తేదీ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె జరగనుంది. సమ్మె జై ప్రధానికై కాకినాడ లో కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ ప్రారంభమైంది. ఈ బైక్ ర్యాలీ కి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో నవంబర్ 3న జరిగే సమ్మె జయప్రదానికే ఈ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్స్ తక్షణమే పరిష్కరించాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని, కాకినాడ స్పెషల్, టాయిలెట్ కార్మికులను ఆప్కాస్ లో కలపాలని, తదితర నినాదాలతో కార్పొరేషన్ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై కొండయ్య పాలెం, భానుగుడి, టూ టౌన్, మెయిన్ రోడ్, మసీద్ సెంటర్, జగన్నాధపురం, దేవాలయం వీధి మీదుగా బాలాజీ సెంటర్ నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ముగించామని ఆయన అన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంకు కోట్లాది రూపాయలు నిధులు ఆదాయం వస్తున్న కనీసం మున్సిపల్ పారుశుద్ధ్య కార్మికులకు పనిముట్లు కొరత తీర్చడం లో అలసత్వం వహిస్తున్నారని, పని చేయుటకు పనిముట్లు లేని కారణంగా పని కుంటుపడుతుందని అన్నారు. పుష్ గాడ్ బండ్లు, గ్లౌజులు, మాస్కులు, యూనిఫాంలు, రైన్ కోట్స్ ఇవ్వాలని దఫ దఫాలుగా అనేక సార్లు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడంలేదని, కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారని, కార్పొరేషన్ కార్యాలయం పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా ఉందని,సంవత్సరాలు సంవత్సరాలు గడుస్తున్నా కార్మిక సమస్యలు తీరడం లేదని ఆయన అన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులవారసత్వపు హక్కును కోల్పోయే విధంగా ఇతరులకు పనులు అప్పగిస్తున్నారని, రిటైర్మెంట్ అయినా మృతి చెందిన వారి కుటుంబీకులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మున్సిపల్ కాలనీలు ఏర్పాటు చేయాలని, పదవి విరమణ 60 నుండి 62 సంవత్సరాల పెంచాలని తదితర డిమాండ్ల పరిష్కారానికి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు నవంబర్ మూడోన సమ్మెబాట పటనున్నారని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని లేకుంటే నవంబర్ 3న సమ్మె ఉధృతం చేస్తామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వరరావు, బంగారు రాజేష్, నిమ్మకాయల ఈశ్వరరావు, నక్క లక్ష్మణ్, బంది అప్పన్న, నక్క సత్యనారాయణ, సింగంపల్లి రమణ, కృష్ణ శ్రీనివాస్, సత్యనారాయణ, అప్పారావు, హరి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు ప్రాజెక్టు నుండి ప్రస్తుతం రిలీవ్ చేస్తున్న మూడువేల క్యూసెక్కుల మించి వాటర్ -జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**- ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలి..**

**- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి.**

**- టెలికాన్ఫరెన్స్ లో అధికారులతో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**



కాకినాడ, అక్టోబర్ 25 (నిజం ప్రతినిధి):జిల్లాలో ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరిగితే ఏలేరు ప్రాజెక్టు నుండి మూడు వేల క్యూసెక్కుల నుంచి పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున ఏ విధమైన ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు శనివారం మండల ప్రత్యేక అధికారులు, ఇరిగేషన్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులను అప్రమత్తం చేశారు ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ఏలేరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నుంచి ఐదువేల క్యూసెక్కుల నుంచి పది వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఏలేరు, సుద్దవాగు ప్రభావిత మండలాల్లో తాహసిల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పిఠాపురం, యూ.కొత్త పల్లి, మండలాల్లో తహసిల్దార్లు వీఆర్వోలు తమ హెడ్ క్వార్టర్ లోని ఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు . ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలని వారికి ఇబ్బందులు రాకుండా ఉండేలా పునరావాసా కేంద్రాన్ని తక్షణం అందుబాటులోకి తేవాలనన్నారు. బోట్లు అవసరమైనట్లయితే ముందస్తుగా ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న నాలుగు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు కాలువలు పొంగి పొర్లే అవకాశాలున్న చోట మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బలహీనంగా ఉన్న గట్లను ముందే గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బలహీనంగా ఉన్న గట్లు తెగిపోయేందుకు అవకాశం ఉన్న చెరువులు, కుంటలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇవే కాకుండా.. గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కాలువలు అడ్డంకులు ఏర్పడినట్లయితే వెంటనే వాటిని తీసివేసి శుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాలలోకి నీరు ప్రవహించకుండా ముందుగానే పొలాల్లోకి నీటిని మళ్లించే విధంగా గండ్లు కొట్టాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**- కిటకిట లాడిన దేవాలయాలు**

**- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**





మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో శనివారం నాగుల చవితి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.వేకువ జామున నుంచే భక్తులు దేవాలయాలకు పోటెత్తారు.ఏడాదిలో పవిత్రమైన నెలల వున్నప్పటికీ వాటిలో కార్తీక మాసానికి ప్రత్యేక స్థానం ఉంది.ఈ నెలలో అన్నిరోజులు కూడా శుభదినాలుగా భావిస్తారు.ఈ మాసంలో వచ్చే పండుగలలో ప్రధానమైనది నాగుల చవితి.ఈ రోజున శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి నీ పూజించటం ఎంతో పవిత్రమైనదిగా ఆనాదిగా భావిస్తారు.ఈ నాగుల చవితి రోజున నాగేంద్ర స్వామివారిని శివభావంతో పూజించుతారు.అంతటి గొప్ప విశిష్టత ఉండటంతో నాగుల చవితి సందర్భంగా బందరు పట్టణంలోని శివాలయాలు,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానాలు భక్తులతో కిట కిట లాడాయి.పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శివాలయాల్లో స్వామివారికి అభిషేకాలు,పూజలు నిర్వహించారు.నాగుల చవితి సందర్భంగా భక్తులు ఆవుపాలతో నాగేంద్ర స్వామివారిని,పుట్టలలో ఆవుపాలు పోసి భక్తిశ్రద్ధలతో పూజించారు.నాగుల చవితి పండుగ హిందువులకు ఎంత పవిత్ర మైనదో,ముస్లిం మతస్తులు సైతం పవిత్రంగానే భావిస్తారు.పట్టణంలోని దేవస్థానాలకు ముస్లిం మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి భక్తితో పూజలు నిర్వహించటం విశేషం.పట్టణంలోని శ్రీ చిట్టి పిల్లారయ్య స్వామి వారి దేవస్థానం,రాజుపేటలోని,శివలింగయ్య మఠం,గొడుగుపేటలోని శివాలయం,రాబర్ట్ సన్ పేటలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం,చిలకలపూడి లోని శ్రీ పాండురంగ స్వామి వారి దేవస్థానం,బచ్చుపేటలోని శ్రీ శాంతా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం,తదితర దేవస్థానాలలో ప్రజలు భక్తితో స్వామివారికి పూజలు చేశారు.ప్రధానంగా చింత చెట్టు సెంటర్ లోని శివలింగయ్య మఠం కు పెద్ద సంఖ్యలో ముస్లిం మహిళలు తరలి వచ్చి పూజలు చేయడం విశేషం.

# పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకొంటుంది

**- అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.**

**- గత నాలుగు రోజులుగా తుఫాను వలన కురుస్తున్న భారీ వర్షాలకు తడిచిన వరి దుబ్బులను పరిశీలించిన శాసనసభ్యులు నల్లమిల్లి.**

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 25తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలులో గత నాలుగు రోజులుగా తుఫాను వలన కురుస్తున్న భారీ వర్షాలకు తడిచిన వరి దుబ్బులను పరిశీలించి,పంట నష్టాన్ని పరిశీలించి నివేదికను సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశించారు.అనంతరం శాసనసభ్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత మూడు,నాలుగు రోజులుగా అకాల వర్షాలు పకృతి వైపరీత్యం, తుఫాన్ సంభవించిన నేపథ్యంలో నాలుగు రోజులుగా ఎడతెరగని వానలు కురవడం జరుగుతుంది,ఆ నేపథ్యంలో వరుస తుఫాన్లు రాష్ట్రాన్ని చుట్టుముట్టిన పరిస్థితిని,బే ఆఫ్ బెంగాల్లో తుఫాను రావటం దానివల్ల రైతాంగం పంట చేతికొచ్చిన సమయంలో బిక్కవోలు మండలంలో అయితే ఒక 20 రోజుల్లో పంట చేతికి వచ్చే పరిస్థితి ఉందని,అదే విధంగా పెదపూడి మండలం కూడా 10 రోజుల్లోనే పంట చేతికొచ్చే పరిస్థితి ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ఈ అకాల వర్షాల వల్ల పంట పొలాలు నేలకొరగడం జరిగిందని,ఇప్పుడు బిక్కవోలులో పరిశీలించడం జరిగిందని,నిన్నటి రోజు రైతా%శీ%గ%శీ% ఇక్కడ ఉన్న స్థానిక కూటమి నాయకుల దృష్టికి తీసుకురావడం, వారు వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని,అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు గాని స్పందించి సర్వే చేయడం కూడా జరిగిందని,రెవిన్యూ సర్వే మండలంలో 3,690 ఎకరాలు నష్టం జరిగినట్లుగా గుర్తించారు మొత్తంగా 15 వేల ఎకరాలు పంట పొలాలు ఉంటే ఇప్పటికి 3,690 ఎకరాల రైతులు పంట నష్టం వచ్చినట్లుగా అంచనా వచ్చిందని,కానీ రైతులు ఇంకా ఎక్కువ ఉంటుందని చెబుతున్నారనిఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, గ్రామకూటమినాయకులు,రైతులు,అధికారులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యంపై తీవ్ర నిర్లక్ష్యం-మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దారుణం-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

- పీరా రామచంద్రపురం, దుప్పలపూడిల్లో రచ్చబండ



నిజం చెబుతాం న్యూస్ అనపర్తి అక్టోబర్ 25 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం పీరా రామచంద్రపురం, దుప్పలపూడి,రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వంమోసం చేసిందని,ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక విస్మరించిందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు.రాష్ట్రం లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ పీరా రామచంద్రపురం,దుప్పలపూడి గ్రామాల్లో గురువారం రచ్చబండ,కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుప్పలపూడిలో ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు,ఆయన తనయుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వాటిని బలోపేతం చేయడంతో పాటు ఏకకాలంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారని,వాటిలో ఐదింటిని ప్రారంభించారని,కానీ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు చంద్రబాబు తీసుకున్న నిర్ణయం దారుణమని,దీని వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోతుంది,కూటమి ప్రభుత్వ ఒంటెద్దు పోకడలకు విసిగిపోయిన ప్రజలు ఎక్కడ రచ్చబండ పెట్టినా తండోపతండాలుగా తరలివస్తున్నా న్నారు. పీరా రామచంద్రపురంలో హోరున కురుస్తున్న వానను సైతం లెక్కచేయక భారీగా తరలి వచ్చిన జనమే అందుకు సాక్ష్యమన్నారు. కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు.అనంతరం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తమలంపూడి సత్యనారాయణరెడ్డిని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి),సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు,అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్,రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్),కర్రి సన్యిరెడ్డి (కొప్పవరం మాజీ ఎంపీటీసీ), సత్తి సూరారెడ్డి (పొలమూరు ఉప సర్పంచ్),వల్లభశెట్టి రామ సతీష్ (దుప్పలపూడి సర్పంచ్ %ఁ% జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు), బుజ్జి (వైయస్సార్సీపీ నాయకుడు మహేంద్రవాడ), తమలంపూడి సత్యనారాయణ రెడ్డి (గ్రామ కన్వీనర్), కోణాల వెంకట సాయి రామారెడ్డి (రైతు విభాగం సెక్రెటరీ), పులపకూరి గంగరాజు (మాజీ సర్పంచ్ %ఁ% అనపర్తి మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు), పడాల శ్రీనివాస్ రెడ్డి (జగన్) (మండల పార్టీ సెక్రెటరీ), నల్లమిల్లి వెంకట రెడ్డి (బూత్ కన్వీనర్), చిర్ల బస్సి రెడ్డి (బూత్ కన్వీనర్), నల్లమిల్లి వెంకటరెడ్డి, బత్తిన పెద్దబ్బాయి, సిద్దబత్తుల బాపూజీ వల్లభశెట్టి రామ సతీష్ ( జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ), వాద్రేవు శ్రీ చంద్రశేఖర్ (గ్రామ కన్వీనర్), కొండ సత్తిబాబు (ఎంపీటీసీ), చిత్తరవు బాపిరాజు (మాజీ ఎంపీటీసీ),వల్లభ సతీష్ రెడ్డి శ్రీను,ఒగి రెడ్డి సుబ్బారెడ్డి,నాగరవు శేష రావు,ఉంద్రాజపు వెంకట్రావు,పంచికట్ల నూకరాజు,సత్తి సతీష్ రెడ్డి తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెకు మరమ్మతులు





- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంగ్లం తిరుమల్
- మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని 33వ వార్డు రిలయన్స్ స్మార్ట్ దగ్గర వర్షానికి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మె కూలి కింద పడిందని మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ ఏఈ సుధాకర్ కు తెలుపగా వెంటనే సిబ్బందితో వచ్చి విద్యుత్ అంతరాయం లేకుండా చేశారని చెప్పారు. ప్రస్తుతానికి మున్సిపల్ ట్రాక్టర్ ద్వారా మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ ను తెప్పించి విద్యుత్తును కొనసాగించి వెంటనే మరమ్మత్తు చేసేందుకు తగు సూచనలు ఇచ్చి అప్రమత్తం చేశామన్నారు. ఈ విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదంలో ఉన్నదని అనేకమార్లు గత అధికారులకు మొరపెట్టుకున్న, వినతి పత్రాలు ఇచ్చిన నిర్లక్ష్యం వల్ల ఈ సంఘటన జరిగిందని చెప్పారు. ప్రస్తుత డి.ఇ., ఎ.ఇ వెంటనే స్పందించి పనులను ప్రారంభించారని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డి చేత గంగవరంకు ఘనసన్మానం





- కవిత్వం ప్రజాప్రతినిధులకు ఇంధనం లాంటిది
- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సీనియర్ జర్నలిస్టు,కవి గంగవరం రామకృష్ణారెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు.రామకృష్ణారెడ్డి రాసిన "తూడి మేఘమై కురిసె వనపర్తి" అనే కవితను ఫ్రేమ్ రూపంలో అందించగా, ఆ కవితను చదివిన మేఘారెడ్డి రామకృష్ణారెడ్డిని స్వయంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ, "రామకృష్ణారెడ్డి లాంటి నూతన కవులు గానీ కవిత్వాలు గానీ వార్తలు గానీ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలకు, ప్రజాప్రతినిధులకు ఒక ఫ్యూయల్ (ఇంధనం) లా పనిచేస్తాయి" అన్నారు. "రామకృష్ణారెడ్డి ఒక ఉపాధ్యాయుడిగా, రిపోర్టర్‌గా, సోషలిస్టుగా తన భావాలను సమాజం ముందుకు తెస్తూ ఉంటాడు. ఈరోజు నా విజయంపై తన అభిప్రాయాన్ని కవిత రూపంలో వ్యక్తం చేయడం నాకు ఆనందంగా ఉంది," అని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై రాయండి" ఆయన అడిగారు,దీనికి ప్రతిగా రామకృష్ణారెడ్డి రాసిన "రేవంతు నువ్వు" అనే కవితను ఫోటో ఫ్రేమ్ రూపంలో చూపించగా, ఎమ్మెల్యేమేఘారెడ్డి ఆ కవితను ప్రశంసించారు. ముఖ్యమంత్రి జీవితాన్ని ప్రతిబింబించే ఈ కవిత వనపర్తి విజయానికి ప్రేరణ. ముఖ్యమంత్రి సమయం దొరికిన వెంటనే ఈ కవితను స్వయంగా బహుకరించేలా చూస్తాను" అని మేఘారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, జిల్లా కోశాధికారి పవన్ కుమార్,పట్టణ అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమం రాబోయే సోమవారం (తేదీ 27-10-2025) రోజున సాధారణంగా జరిగే కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో కాకుండా, ఆర్.డి.ఓ కార్యాలయం సమావేశ మందిరం(రూమ్ 3), వనపర్తి లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటన లో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో 27వ తేదీన ఎక్సైజ్ శాఖ లాటరీ పద్దతి ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్ణయించబడిన కారణంగా ప్రజావాణి ప్రదేశం తాత్కాలికంగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ విషయాన్ని గమనించి, నిర్దిష్ట సమయానికి ఆర్.డి.ఓ కార్యాలయం సమావేశ మందిరం వద్ద హాజరుకావలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా సమీకృత కార్యాలయంలో లీగల్ సర్వీసెస్ క్లినిక్ ప్రారంభం





- వి.రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, జిల్లా సమీకృత సముదాయ కార్యాలయంలో శ్రీమతి వి రజని సీనియర్ సివిల్ జడ్జ్ లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను ప్రారంభించారు నాల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్) స్కీమ్ 2016 లో ప్రకారం ప్రతి ట్రిబునల్స్ లో లీగల్ సర్వీసెస్ క్లినిక్స్ ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్స్ కి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించాలని తెలిపారు. మరియు తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 ప్రకారం తల్లిదండ్రులను నిరాశ్రయులను చేసిన పిల్లల నుండి సంరక్షణ పొందడానికి లీగల్ సర్వీసెస్ క్లినిక్ లో ఉన్న పారా లీగల్ వాలంటీర్ కొమ్ము వెంకటేష్ సహాయంతో సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో %ఁ% అనంత రాజ్, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య , అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు మరియు శ్రీదేవి పారాలిగాలి వాలంటీర్ రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించినా ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం) వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు శుక్రవారం పెద్దమందడి మండల పరిధిలోని, జంగమయ్యపల్లి, ముందరి తండా, అల్వాల గ్రామంలోని పలువురు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన శకుంతల ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన చెన్నమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సైతం ఎమ్మెల్యే పరామర్శించి చెన్నమ్మ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన మాసమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ముందరి తండ గ్రామానికి చెందిన గోపాల్ ,సాలమ్మల కూతురు జ్యోతి ఇటీవల మృతి చెందడంతో ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జ్యోతి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అల్వాల గ్రామానికి చెందిన షకీల్ పాషా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న షకీల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ బాలరాజు మల్లేష్ నరసింహా యాదగిరి సురేందర్ గౌడ్, వేణు గౌడ్ మన్యం బుచ్చన్న, శంకర్ నాయక్, అల్వాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం) పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామంలో శనివారం కురిసిన వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతలు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన వనపర్తి జిల్లా ఎన్ఎస్ యుఐ నాయకులు





- జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు శ్రీకాంత్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన వనపర్తి జిల్లా నాయకులు త్యాగానికి తోడుగా మానవత్వం దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగానికి గౌరవ సూచకంగా వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరం మానవత్వం పరిమళించింది. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ శిబిరంలో ఎన్ ఎస్ యు ఐ (నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా) నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తం ఇవ్వడం ద్వారా అసువులు బాసిన వీరులకు నిజమైన నివాళి అర్పించారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు ఎన్ఎస్ యు ఐ నాయకులను, రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. అమరవీరుల దినోత్సవం రోజున ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ , అనిల్ కుమార్, కర్ణాకర్, సుకుమార్,శివ, ఓంకార్, రవితేజ, అభినవ్,సాయి చరణ్,రవి,హర్ష,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాన్ చెరువు కెనాల్ పనులు త్వరగా పూర్తి చేయాలి..

- అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 25 (నిజం చెపుతాం)ఆరేళ్లుగా అస్తవ్యస్తంగా కాలువ పనులు పట్టించుకోలేదని అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.గత ఆరున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న కెనాల్ నిర్మాణ పనులు నేటికీ సత్త నడకన త్రాగడంపై వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తాయపల్లి సమీపంలో 150 మీటర్ల కాలువ తవ్వేందుకు అటవీ శాఖ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం పై ఆయన తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో కెనాల్ పనులు పూర్తవ్వాలని లేదంటే తానే స్వయంగా పనులు చేయించాల్సి వస్తుందని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు. చందాపూర్ రోడ్డు నిర్మాణం పనుల సైతం అలాగే ఉన్నాయని రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కెనాల్ సమస్యను పరిష్కరించే ముందుకు వచ్చే సహకరించిన గ్రామ రైతులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా లింకు కెనాల్ కు సంబంధించిన పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, అటవీ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ‘ఫౌజీ’లో



ప్రభాస్, హను రాఘవపూడి కాంబోలో రూపొందుతున్న సినిమా ‘ఫౌజీ’. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ గురువారం అధికారికంగా ఈ టైటిల్‌ను రివీల్ చేశారు. ఇప్పటికే 60 శాతం షూటింగ్ పూర్తయిన ఈ భారీ ప్రాజెక్ట్ వచ్చే వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రంలో జయప్రద, మిథున్ చక్రవర్తి, అనుపమ్‌ఖేర్ ముఖ్యపాత్రలు పోషిస్తుండగా, ఇమాన్వీ హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఈ సినిమాలో కన్నడ సింగర్, నటి చైత్ర జే ఆచార్ కూడా కీలక పాత్రలో నటిస్తోంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఇన్‌స్టా ద్వారా వెల్లడించింది. ‘హను రాఘవపూడి అద్భుతమైన క్రియేషన్‌లో భాగం కావడం ఎంతో గర్వంగా ఉంది. ప్రభాస్ లాంటి సూపర్ స్టార్‌తో పనిచేయడం జీవితంలో మరపురాని అవకాశం’ అని పేర్కొంది చైత్ర జే ఆచార్. ఈ బ్యూటీ గతంలో ‘సప్తసాగరాలు దాటి’, ‘టోబీ’, ‘బ్లింక్’, ‘3బీహెచ్‌కే’ చిత్రాల్లో ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# అందుకే ఆ బాధ పెద్దదనిపించడం లేదు!



ఆయుష్మాన్ ఖురానా, రష్మిక ‘థామ్మా’ ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ చిత్రంలోని ‘తుమ్ మేరీ నా హుయే..’ పాటలో రష్మిక తనదైన స్టెప్పులతో అదరగొట్టింది. తాజాగా రష్మిక ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుంది. “జనవరిలో జిమ్ చేస్తుం డగా కాలు ఫ్యాక్చరైంది. వైద్యులు మూణ్నెల్లు విశ్రాంతి తీసుకోమన్నారు. అప్పుడు ‘ఛావా’ ప్రమో షన్స్. 30 రోజులు తిరుగుతూనే ఉన్నా.కాలు వాచి, నొప్పి తీవ్రం కావటంతో మళ్లీ వెళితే డాక్టర్ నన్ను మందలించారు. కానీ, అప్పటికే సాంగ్‌కు సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ఖరారైంది. నొప్పితోనే సాంగ్ పూర్తి చేశా. ఇప్పుడు ప్రేక్షకులు సినిమాను ఆస్వాదిస్తుంటే, అప్పటి బాధ అంత పెద్దదనిపించడంలేదు. నేను ఏది చేసినా ప్రేక్షకుల ఆనందం కోసమే చేస్తా” అని తెలిపింది.

# ఈ పాటే సినిమాకు ప్రాణం

యంగ్ హీరో రోషన్ కనకాల నటిస్తున్న చిత్రం ‘మోగ్లీ 2025’. ‘కలర్ ఫోటో’ చిత్రం ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకు డు సందీప్‌రాజ్ అడవి నేపథ్యంలో తెరకెక్కిస్తున్న రొమాంటిక్ యాక్షన్ డ్రామా ఇది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో బండి సరోజ్‌కుమార్ విలన్ పాత్ర పోషిస్తుండగా, హర్ష చెముడు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న విడుదల కానుంది. శుక్రవారం ఫస్ట్ సింగిల్ ‘సయ్యారే’ను విడుదల చేశారు. చంద్రబోస్ సాహిత్యం, కాలభైరవ స్వరకల్పనలో రూపుదిద్దుకున్న ఈ గీతాన్ని ఐశ్వర్య దారురితో కలిసి కాలభైరవ ఆలపించారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌కు సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి, టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో రోషన్ మాట్లాడుతూ.. “సందీప్, కాలభైరవ కాంబినేషన్ ఐదేళ్ల తర్వాత వస్తుంది. ఆ కసి ఈ పాటలో కనిపిస్తుంది. చంద్రబోస్ తన లిరిక్స్‌తో పాటకు, సినిమాకు ప్రాణం పోశారు. అంతా ఈ సినిమాని ప్రేమిస్తారకుంటున్నా” అన్నారు. ‘ఇది నా ఫస్ట్ సినిమా. నా లైఫ్‌లో మెమొరబుల్ డే. ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. సయ్యారే పాట నా మనసుకు చాలా దగ్గర అయింద’ని హీరోయిన్ సాక్షి తెలిపారు. డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ.. “ప్రాణం పెట్టి చేసిన సినిమా ఇది. ఈ పాట నచ్చితే దానికి పది రెట్లు సినిమా నచ్చుతుంది. ఇది 100% ఫ్యామి లీ ఫిలిం” అని చెప్పారు. ని ర్మాత విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. “కంట్రోల్ బడ్జెట్లో క్వాలిటీ ఏమాత్రం మి స్ అవకుండా పెద్ద స్పాన్ లో తీసిన సినిమా ఇది. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండే లవ్‌స్టోరీ. తప్పకుండా అందరికీ నచ్చుతుంది” అన్నారు. పొడ్యూసర్ కృతిప్రసాద్ మాట్లాడుతూ.. “సయ్యారే’ నా ఫేవరెట్ సాంగ్. ఇది హార్ట్ ఆఫ్ ది ఫి లిం” అని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఇంకా సంగీత దర్శకుడు కాలభైరవ, నటుడు హర్ష, చిత్రబృందం పాల్గొన్నారు.




# అందరొక్కచోటగూడి పాడుకునే పాటరా..

రవితేజ హీరోగా నటిస్తున్న చిత్రం ‘మాస్ జాతర’. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన మూడు గీతాలు సంగీత ప్రియులను అలరించాయి. తాజాగా చిత్రబృందం నాలుగో గీతాన్నీ విడుదల చేసింది. ‘సూపర్ డూపర్’ అనే ఈ మాస్ సాంగ్‌ను రవితేజ మాస్‌కి, శ్రీలీల ఎనర్జీకి తగ్గట్టు స్వరపరిచారు. ఈ పాటకు రిథం లేదు.. కదం లేదు.. పదం లేదు.. అర్థం లేదు.. పర్థం లేదు.. స్వార్థంగీర్థం అసలు లేదు.. సూపర్ డూపర్ హిట్టు సాంగ్.. ఈ పాటకు స్కేలు లేదు.. పెన్ను లేదు.. పేపర్ లేదు.. తాళం లేదు తలుపుల్లేవు.. తలాతోకా లేనే లేదు.. సూపర్ డూపర్ హిట్టు సాంగ్...’ అంటూ సాగుతోందీ పాట. ఈ పాటలో ఓ చోట ‘అందరొక్కచోటగూడి పాడుకునే పాటరా..’ అని చెప్పినట్టే జరిగేటట్టుందీ జోరు చూస్తుంటే! అన్నట్టూ, ఈ పాటకు అది లేదు ఇది లేదు అంటూ సాగుతోంది కానీ, పక్కా మెజర్‌మెంట్స్ వేసుకొని మరీ ఈ పాటను వదిలనట్టు అర్థమవుతోంది!! ఇక ఈ పాటకు సురేశ్ గంగుల సాహిత్యాన్ని అందించగా, దీనికి స్వరాలు సమకూర్చిన భీమ్స్ సిసిరోలియో, రోహిణి సోరట్‌తో కలిసి ఆలపించారు. అక్టోబర్ 31న థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి మాటలు: నందు సవిరిగానబీ కెమెరా: విధు అయ్యన్నబీ కూర్పు: నవీన్ నూలిబీ ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల.



# అఖండ గర్జన



నటుడు బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కొలాబరేషన్‌లో వస్తున్న చిత్రం ‘అఖండ 2: తాండవం’. ఈ చిత్రాన్ని రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్నారు. సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో ఆది పినిశెట్టి ఓ శక్తిమంతమైన పాత్ర పోషిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఫస్ట్ టీజర్‌తో లెజెండ్ అఖండ పాత్రను పరిచయం చేశారు. ఇప్పుడు బాలకృష్ణ మరో పాత్రను పరిచయం చేయడానికి మేకర్స్ ‘అఖండ2: బ్లాస్టింగ్ రోర్’ పేరుతో మరో గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియో ఆద్యంతం ఆకట్టుకుం టోంది. ‘సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో. ఏ సౌండ్‌కి నవ్వుతానో, ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలియదు. ఊహకి కూడా అందదు’ అని బాలకృష్ణ చెప్పిన డైలాగు గూజ్‌బంప్స్ తెప్పించింది. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదల కానుంది.

# ఆటాపాట కోసం శ్రీలంకకు



రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మైత్రీమూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఇందులో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, జగపతిబాబు, దివ్యేందుశర్మ ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. తాజాగా చిత్రబృందం కొత్త షెడ్యూల్ కోసం శ్రీలంకకు బయలుదేరారు. ఈ షెడ్యూల్‌లో రామ్‌చరణ్, జాన్వీపై ఒక పాటను చిత్రీకరించనున్నారు. 2026 మార్చి 27న విడుదల కానున్న ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్‌బీ డీవోపీ: ఆర్ రత్నవేలుబీ ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లాబీ ఎడిటర్: నవీన్ నూలి.